ప్రజా కలం
Digital Editions
http://prajakalam.com
epaper.prajakalam.com
paperboy.com
www.magzter.com

epaper.prajakalam.in
www.prajakalam.in

ప్రజా కలం

PRAJA KALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Published From Nizamabad

PRGI No.TELTEL/2010/33275

ప్రజా కలం
PRAJA KALAM Telugu Daily
Classifieds & Public Notice Advertising
5 Lines Rs.250 only
క్లాసిఫైడ్స్ సంప్రదించండి
9010972526

ఆదివారం | 14-06- 2026 | సంపుటి: 17, సంచిక: 71, నిజామాబాద్, పేజీలు: 12, వెల: 3/- | ◆ ఎడిటర్: కలకొండ రామకృష్ణ ◆

క్యూర్ పరిధిలో
హై అలర్ట్

భారీ వర్షాల హెచ్చరికల నేపథ్యంలో అధికార యంత్రాంగానికి సీఎం ఆదేశాలు

సమన్వయంతో పనిచేయాలని అన్ని శాఖలకు స్పష్టమైన సూచనలు
యుద్ధ ప్రాతిపదికన పరిస్థితుల సమీక్షకు ఉన్నతాధికారులకు ఆదేశం

హైదరాబాద్, జూన్ 13 (ప్రజాకలం) :

హైదరాబాద్ కోర్ అర్బన్ రీజియన్ (CURE) పరిధిలో భారీ వర్షాల సూచనల నేపథ్యంలో అధికార యంత్రాంగం పూర్తిస్థాయి అప్రమత్తతతో వ్యవహరించాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఆదేశించారు. వాతావరణ శాఖ రానున్న రోజుల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించిన నేపథ్యంలో ప్రజల ప్రాణ, ఆస్తి భద్రతకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. పోలీస్, ట్రాఫిక్ పోలీస్, మున్సిపల్ శాఖ, హైడ్రా, విద్యుత్ శాఖ,

తరువాయి 2వ పేజీలో...

భవిష్యత్ యుద్ధాలకు సిద్ధంగా ఉండండి

క్యాడెట్లకు రాజ్‌నాథ్ సింగ్ సూచన

సరికొత్త సవాళ్లను ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలి

యుద్ధతంత్రానికి సిద్ధంగా ఉండాలని.. క్యాడెట్లకు రాజ్‌నాథ్ సింగ్ సూచన



హైదరాబాద్, జూన్ 13 (ప్రజాకలం) :

దుండిగల్ ఎయిర్ ఫోర్స్ అకాడమీలో కంబైన్డ్ గ్రాడ్యుయేషన్ పరేడ్ ప్రారంభమైంది. పరేడ్ కు రివ్యూయింగ్ ఆఫీసర్ గా కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ హాజరయ్యారు. పరేడ్ లో సుఖోయ్, సూర్యకిరణ్, సారంగ్ విన్యాసాలు చేశారు. ఎయిర్ ఫోర్స్, నేవీ, కోస్ట్ గార్డ్ ట్రైనీలకు వెంగ్స్, బ్రెవెట్స్ అందజేశారు.

తరువాయి 2వ పేజీలో...

అభివృద్ధే ధ్యేయంగా ముందుకు సాగుతున్నాం

మంచిర్యాలకి పీఎస్ఆర్ కావాల్సిన నిధులు తెచ్చుకుంటుండ్రు : డిప్యూటీ సీఎం

మంచిర్యాల, జూన్ 13 (ప్రజాకలం) :

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం, అభివృద్ధి కోసం పాటు పడుతుందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పేర్కొన్నారు. మంచిర్యాల జిల్లా దండేపల్లి మండలం గూడెం సత్యనారాయణ స్వామి దేవస్థానం అభివృద్ధి పనులకు, మినీ లిఫ్ట్ ఇరిగేషన్ పనులకు శంకుస్థాపన చేసేందుకు జిల్లాకు చేరుకున్న ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు జిల్లా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పూలు చల్లుతూ ఘన స్వాగతం పలికారు. అభివృద్ధి పనులు ప్రారంభించిన అనంతరం ప్రజలనుద్దేశించి డిప్యూటీ సీఎం మాట్లాడారు. గతంలో ఏ ప్రభుత్వం పట్టించు కోని తెలంగాణ అన్నవరంగా పేరొందిన గూడెం సత్యనారాయణ స్వామి ఆలయాన్ని పట్టించుకున్న పాపాన పోలేదని, మంచిర్యాల శాసన సభ్యులు కొక్కిరాల ప్రేంసాగర్ రావు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు నుంచే వచ్చేదికాంగ్రెస్ ప్రభుత్వమేనని, నియోజక వర్గాన్ని విద్య, వైద్య రంగాలతో పాటు ఆలయాలు, రోడ్లు, మున్సిపాలిటీలు, గ్రామాల అభివృద్ధి కోసం ఒక విజన్ ఏర్పాటు చేసుకొని ఒక్కటొక్కటిగా నెరవేర్చుకుంటూ వస్తున్నారన్నారు. మంచిర్యాల నియోజక వర్గాన్ని అన్ని రంగాల్లో ముందుంచేందుకు సంబంధిత శాఖ మంత్రుల వద్దకు నేరుగా వెళ్లి నిధులు తెప్పించుకోవడంలో మొదటి స్థానంలో నిలిచారన్నారు. అనంతరం రూ. 70 కోట్లతో సత్యనారాయణ స్వామి ఆలయ అభివృద్ధి పనులను, రూ. 74 కోట్లతో లిఫ్ట్ ఇరిగేషన్ పనులకు

తరువాయి 2వ పేజీలో...

నీచ రాజకీయాలకు
పాల్పడ్డ బీఆర్ఎస్

కాంగ్రెస్ ఎంపీ అనిల్ కుమార్ యాదవ్

ముగిసిన ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ సిట్ విచారణ..

హైదరాబాద్, జూన్ 13 (ప్రజాకలం) :

తెలంగాణ రాష్ట్రంలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో విచారణ వేగవంతమైంది. ఇందులో భాగంగా శనివారం కాంగ్రెస్ ఎంపీ అనిల్ కుమార్ యాదవ్‌ను ప్రత్యేక విచారణ బృందం (సిట్) సుదీర్ఘంగా విచారించింది. జూబ్లీహిల్స్‌లోని సిట్ కార్యాలయంలో దాదాపు అరగంట పాటు ఈ విచారణ కొనసాగింది.

తరువాయి 2వ పేజీలో...

వైఎస్సార్‌ను తిట్టిన నోటితోనే
పొగడ్తలా..?

- జీవన్ రెడ్డిపై ఆది శ్రీనివాస్ విసుర్లు

వేములవాడ (రాజన్న సిరిసిల్ల) జూన్ 13 (ప్రజాకలం) :

కాంగ్రెస్ పార్టీని వీడి, ఇటీవల బీఆర్ఎస్ పార్టీలో చేరిన సీనియర్ నేత, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డిపై తెలంగాణ ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. పార్టీ వీడిన జీవన్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వంపై, ముఖ్యంగా సీఎం రేవంత్ రెడ్డిపై చేస్తున్న వ్యాఖ్యలు హాస్యాస్పదంగా ఉన్నాయని ఆయన మండిపడ్డారు.

ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలో చేరారు

వేములవాడ పట్టణంలో నిర్వహించిన ప్రెస్ మీట్‌లో ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ.. 'కాంగ్రెస్ పార్టీలో సరైన గుర్తింపు లేదని ఆరోపిస్తూ బయటకు వెళ్లిన జీవన్ రెడ్డి, ఇప్పుడు బీఆర్ఎస్ అనే ఒక ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలో చేరారు. పార్టీ వీడిన వారు కాంగ్రెస్ విధానాలను విమర్శించే స్థాయికి ఎలా వచ్చారు?' అని ప్రశ్నించారు. 'మీరు లేకుంటే కాంగ్రెస్ పార్టీ ఆగిపోతుందా?' అని ఆయన సూటిగా నిలదీశారు.

వైఎస్సార్‌ను తిట్టిన నోటితోనే పొగడ్తలా?

గతంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి బతికున్నప్పుడు ఆయనపై నిప్పులు

తరువాయి 2వ పేజీలో...

కలం కౌంటర్

వీబీజీ రాంజీ స్కీంపై కేంద్రానికి
వ్యతిరేకంగా లేఖ రాస్తాం

మంత్రి సీతక్క

హైదరాబాద్, జూన్ 13 (ప్రజాకలం) :

కేంద్రం జులై 1వ తేదీ నుంచి అమలు చేయాలని తలపెట్టిన వీబీజీ రాంజీ స్కీం పట్ల నిరసన తెలపాలని తమ ప్రభుత్వ నిర్ణయం తీసుకుందని మంత్రి సీతక్క పేర్కొన్నారు. తమ నిరసన తెలుపుతూ కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాస్తామని తెలిపారు. వీబీజీ రాంజీ స్కీంను వ్యతిరేకిస్తూ ఇప్పటికే అసెంబ్లీలో తీర్మాణం చేశామని ప్రస్తావించారు. ఈ లేఖలో పొందుపర్చాల్సిన అంశాలపై పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ స్పెషల్ సీఎస్, కమిషనర్ దివ్య దేవరాజన్, స్పెషల్ కమిషనర్ శ్రీలక్ష్మీ, జాయింట్ కమిషనర్ నరసిం హులు, ఇతర అధికారులతో ప్రజాభవన్‌లో మంత్రి సీతక్క శనివారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఉపాధి హామీకి అవసరమైన నిధుల్లో కనీసం 60 శాతం నిధులు కేంద్రం నుంచి రావాలన్నా నూతన స్కీంను అమలు చేయక తప్పదని అధికారులు సూచించారు. దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలు నూతన పథకం అమలుకు సంబంధించి నోటిఫికేషన్ విడుదల చేస్తున్నాయని అధికారులు తెలిపారు.

కేబినెట్‌లో చర్చించిన తర్వాతే తుది నిర్ణయం..

ఈ సందర్భంగా మీడియాతో మంత్రి సీతక్క మాట్లాడారు. ఇతర రాష్ట్రాల్లో నూతన పథకంపై అవలంభిస్తున్న విధానంపై సుదీర్ఘంగా చర్చించినట్లు తెలిపారు. నూతన పథకం అమలుపై కేబినెట్‌లో చర్చించి తుది నిర్ణయం తీసుకుంటామని అన్నారు. డిమాం డ్‌కు అనుగుణంగా కాకుండా.. నార్మెటివ్ పద్ధతిలో పని దినాలు కేటాయించే విధానాన్ని సవరించాలని కోరారు. వ్యవసాయ సీజన్‌లో 60 రోజుల పాటు ఉపాధికి బ్రేక్ ఇవ్వాలన్న క్లాజ్‌ను తొలగించాలని అన్నారు. పంట సీజన్ కాలంలో వర్షాలు విస్తారంగా కురుస్తాయని వివరించారు. ఆ సమయంలోనే వన మహోత్స వాలు, మొక్కలు నాటే కార్యక్రమాలను ఉపాధి హామీ ద్వారా చేపడుతామని తెలిపారు.

60 రోజుల బ్రేక్ ఇవ్వడం సాధ్యం కాదు..

పంట సీజన్‌లో ఉపాధికి 60 రోజుల బ్రేక్ ఇస్తే.. మొక్కలు నాడటం ఆగిపోతుందని మంత్రి సీతక్క తెలిపారు. అది కేంద్రప్రభుత్వం తీసుకువచ్చిన గ్రీన్ ఇండియా క్యాంపెయిన్‌కు విరుద్ధమని అన్నారు. ఆదివాసీ, కొండ ప్రాంతాల్లో

పంట సీజన్ 60 రోజులు కూడా ఉండదని చెప్పారు. ఒకసారి పనులు మొదలుపెట్టాకా.. 60 రోజుల బ్రేక్ ఇవ్వడం సాధ్యం కాదని వివరించారు. ప్రస్తుత ఉపాధి హామీ విధానం నుంచి నూతన విధానంలోకి ఒక్కసారిగా మారడం కష్టమని చెప్పారు. అందుకే ఆయా రాష్ట్రాలకు కాస్త వెసులుబాటు ఇచ్చేలా నూతన చట్ట అమలును వాయిదా వేయాలని సూచించారు. అయితే తప్పనిసరి పరిస్థితుల్లో వీబీజీ రాంజీని అమలు చేయాల్సి వస్తే.. ఉపాధి కూలీలకు ఏలాంటి నష్టం లేకుండా తాము చూస్తామని అన్నారు.

మీనాక్షి నటరాజన్‌పై
ఎలాంటి కేసు లేదు

టీపీసీసీ చీఫ్, ఎమ్మెల్సీ మహేశ్ కుమార్ గౌడ్

హైదరాబాద్, జూన్ 13 (ప్రజాకలం) :

మీనాక్షి నటరాజన్ విషయంలో బీజేపీ తీరు చూస్తుంటే ప్రజాస్వామ్య దేశంలో ఉన్నామా? లేక నియంత దేశంలో ఉన్నామా? అనే అనుమానం కలుగుతోందని టీపీసీసీ చీఫ్, ఎమ్మెల్సీ మహేశ్ కుమార్ గౌడ్ వ్యాఖ్యానించారు. శనివారం మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో ఆయన మాట్లాడుతూ.. మీనాక్షి నటరాజన్‌పై కేసు ఏమీ లేదని.. నోటీసు మాత్రమే ఉందని స్పష్టం చేశారు. రాజ్యసభలో బలం పెంచుకోవాలని కుట్రకు పూనుకున్నారని ఆరోపించారు. గాంధేయ వాది, నిజాయతీకి నిలువుటద్దం మీనాక్షి నటరాజన్ అని పీసీసీ చీఫ్ స్పష్టం చేశారు. ప్రధానమంత్రి ఆఫీసు కల్పించుకుని కేసును తప్పుదోవ పట్టించిందని ఆరోపించారు. ఈ విషయంలో ఉరి వేసినా తప్పులేదన్నారు. ప్రధాని నియంతలా వ్యవహరించడం శోచనీయమన్నారు. సుప్రీంకోర్టులో కూడా న్యాయం జరగలేదన్నారు. బీజేపీ ఫాసిస్టు విధానాలు స్పష్టంగా కనిపిస్తున్నాయని వ్యాఖ్యానించారు. మీనాక్షి తనకు సోదరి లాంటివారన్నారు. 24 గంటల్లో ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా స్పందించకపోవడం విచారకరమని

తెలిపారు. మీనాక్షిని బలి చేశారని.. ఆమె విషయంలో కొంతమంది బీజేపీ నేతలు సానుభూతి తెలిపినట్లు తెలిసిందని మహేశ్ అన్నారు. బీజేపీ నేతలు దిగజారి ప్రవర్తిస్తున్నారని విమర్శలు గుప్పించారు. లీకు వీరులు.. గ్రీకు వీరులు ఉంటే సీఎం సమగ్రంగా విచారిస్తున్నారని తెలిపారు. ప్రజాస్వామ్య విలువలను తుంగలో తొక్కి తమపై బురద జల్లుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజకీయాల్లో విభేదాలు సహజమని... అంత మాత్రాన కుట్రకు పాల్పడరన్నారు. ఓటు చోరీ చేసి.. ఇప్పుడు సీటు చోరీ చేశారంటూ వ్యాఖ్యానించారు. ప్రధాని ఇంతలా దిగజారి ప్రవర్తించడం బాధాకరమని మహేశ్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.

బయట మెరుపులు
లోపల పురుగులు

చికెన్ మంచీ తిన్న విద్యార్థులకు అస్వస్థత

గోదావరిఖనిలో డెస్టినేషన్ రెస్టారెంట్ మూసివేత

పెద్దపల్లి,జూన్13: (ప్రజాకలం జిల్లాప్రతినిధి)

పెద్దపల్లి జిల్లా గోదావరిఖనిలోని డెస్టినేషన్ రెస్టారెంట్‌లో ఆహారం తిన్న సింగరేణి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ విద్యార్థులు అస్వస్థతకు గురైన ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. శుక్రవారం రాత్రి సదరు రెస్టారెంట్‌లో చికెన్ మంచీ తిన్న విద్యార్థులకు వాంతులు,విరేచనాలు,

తరువాయి 2వ పేజీలో...

క్యూర్ పరిధిలో హై అలర్ట్

మొదటి పేజీ తరువాయి...

వాటర్ బోర్డ్‌తో పాటు ఇతర సంబంధిత శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేయాలని సీఎం స్పష్టం చేశారు. వర్షాల సమయంలో ఎలాంటి అత్యవసర పరిస్థితి ఏర్పడినా వెంటనే స్పందించేలా శాఖల మధ్య సమర్థవంతమైన సమాచార వ్యవస్థను ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, డీజీపీ, కోర్ అర్బన్ రీజియన్ ప్రత్యేక కార్యదర్శితో పాటు ఇతర సీనియర్ అధికారులు యుద్ధ ప్రాతిపదికన పరిస్థితులను ఎప్పటికప్పుడు సమీక్షించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. వాతావరణ పరిస్థితులను నిరంతరం పరిశీలిస్తూ అవసరమైన చర్యలను వెంటనే అమలు చేయాలని పేర్కొన్నారు. ప్రత్యేకంగా నగరంలోని లోతట్టు ప్రాంతాలు, రోడ్లపై తరచూ నీరు నిలిచే ప్రాంతాలు, ట్రాఫిక్ సమస్యలు ఏర్పడే జంక్షన్లు, వర్షపు నీటి ప్రవాహానికి అడ్డంకులు ఉన్న ప్రాంతాలను ముందుగానే గుర్తించి అక్కడ ప్రత్యేక బృందాలను మోహరించాలని సూచించారు. డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా పనిచేసేలా చర్యలు తీసుకోవడంతో పాటు చెట్లు కూలిపోవడం, విద్యుత్ అంతరాయాలు వంటి సమస్యలను ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని చెప్పారు. వర్షాల కారణంగా ప్రజలకు ఇబ్బందులు కలగకుండా సహాయక చర్యలను మరింత వేగవంతం చేయాలని, అత్యవసర సేవలు 24 గంటలూ అందుబాటులో ఉండేలా చూడాలని సీఎం ఆదేశించారు.

నగరవాసుల భద్రతే ప్రభుత్వ ప్రాధాన్యత అని పేర్కొంటూ, అన్ని శాఖలు అప్రమత్తంగా ఉండి సమర్థవంతంగా స్పందించాలని సూచించారు. దీంతో హైదరాబాద్‌లో వర్షాకాల పరిస్థితులను ఎదుర్కొనేందుకు ప్రభుత్వ యంత్రాంగం పూర్తి స్థాయిలో సిద్ధమైనట్లు తెలుస్తోంది.

భవిష్యత్ యుద్ధాలకు సిద్ధంగా ఉండండి

మొదటి పేజీ తరువాయి...

వియత్నాం ట్రైనీలకూ శిక్షణ పూర్తి ధ్రువపత్రాలు ప్రదానం చేశారు. మెరిట్ లో అగ్రస్థానంలో నిలిచిన క్యాడెట్లకు 'ప్రెసిడెంట్స్ ప్లాక్' అవార్డులు ఇచ్చారు. పరేడ్ ప్రారంభంలో ఆకాష్ గంగా, ఎయిర్ వారియర్ డ్రిల్ టీమ్ విన్యాసాలు చేశారు. యుద్ధ స్వరూపం మారుతున్న తీరుకు సిద్ధంగా ఉండాలని యువ అధికారులకు పిలుపునిస్తూ, కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ శనివారం భారత వైమానిక దళం నుండి పట్టభద్రులవుతున్న క్యాడెట్లను కోరారు. సంప్రదాయ సైనిక మోహరింపుల కంటే అధునాతన వ్యవస్థల ద్వారానే యుద్ధాలు ఎక్కువగా జరుగుతున్న భవిష్యత్ సంఘర్షణల కోసం వారు సాంకేతికంగా నిపుణులై, మానసికంగా సిద్ధంగా ఉండాలని సూచించారు. గతంలో సైనికులు, పరికరాలు అనే రెండు అంశాలే ప్రధానంగా ఉండేవని పేర్కొన్న రాజ్‌నాథ్ సింగ్, రాడార్లు, ఉపగ్రహాలు, డ్రోన్లు, రోబోటిక్స్ వంటి వ్యవస్థలను వినియోగిస్తున్న ప్రస్తుత యుద్ధ పరిస్థితుల్లో శత్రువు కంటికి కనిపించడని హెచ్చరించారు. ఎయిర్‌ఫోర్స్ 1947-48లో పాకిస్థాన్ తో యుద్ధగతినే మార్చేసిందని సూచించారు. 1971లో 13 రోజుల్లో యుద్ధం ముగిసిందన్న రాజ్‌నాథ్ అలాంటి ఎయిర్‌ఫోర్స్‌లో మీరు అడుగుపెడుతున్నారని తెలిపారు. ఈ రోజుల్లో యుద్ధం తీరు మారిపోయింది. ఆపరేషన్ సిందూర్ సమయంలో వాయుసేన ప్రదర్శించిన తెగువ, ధైర్య సాహసాలను ఆదర్శంగా తీసుకోవాలని రాజ్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు.

అభివృద్ధే ధ్యేయంగా ముందుకు సాగుతున్నాం

మొదటి పేజీ తరువాయి...

మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్, ఎంపీ గడ్డం వంశీకృష్ణ, ఎంఎల్సీ దండె విఠల్, మంచిర్యాల ఎంఎల్ఏ కొక్కిరాల ప్రేంసాగర్ రావు, రామగుండం ఎంఎల్ఏ మక్కాన్ సింగ్ లతో కలిసి శంఖుస్థాపన చేశారు. ఈ కార్యక్రమాల్లో కలెక్టర్ కుమార్ దీపక్, రామగుండం సీపీ అంబర్ కిషోర్ ఝా, డిసీసీ అధ్యక్షుడు రఘునాథ్ రెడ్డి, మాజీ డి సీ సీ అధ్యక్షురాలు సురేఖ, మేయర్ దర్ని మధుకర్, తదితరులు పాల్గొన్నారు.

మంచిర్యాలలో సింగరేణి కారుణ్య నియామకాలు..

మంచిర్యాల జిల్లా కేంద్రంలో సింగరేణి డిపెండెంట్ కార్మికుల నియామక పత్రాల పంపిణీ కార్యక్రమం ఇవాళ కోలాహలంగా జరిగింది. సింగరేణి సంస్థలో కారుణ్య నియామకాల కింద ఎంపికైన 335 మంది డిపెండెంట్ కార్మికులకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ముఖ్య అతిథులుగా హాజరై నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. సింగరేణి సంస్థ తెలంగాణ ఆర్థిక వ్యవస్థకు గుండెకాయ లాంటిదని, కార్మికుల సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. కారుణ్య నియామకాల ప్రక్రియను వేగవంతం చేసి, బాధిత కుటుంబాల్లో వెలుగులు నింపడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని చెప్పారు. ఉద్యోగాలు సాధించిన యువత క్రమశిక్షణతో పనిచేసి సింగరేణి పురోభివృద్ధికి తోడ్పడాలని పిలుపునిచ్చారు. మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. సింగరేణిని మరింత లాభాల బాటలో నడిపించేందుకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వాడుకుంటూనే, స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెంచుతామని హామీ ఇచ్చారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ కార్మిక కుటుంబాల హక్కులను కాపాడటంలో ప్రభుత్వం ఎల్లప్పుడూ ముందుంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్, పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న (చింతపండు విఠల్), స్థానిక ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, ఎమ్మెల్యేలు మకాన్ సింగ్ రాజ్ ఠాకూర్, గడ్డం వినోద్, గంధ్ర సత్యనారాయణతో పాటు సింగరేణి ఉన్నతాధికారులు, కార్మిక సంఘాల నాయకులు, కార్మిక కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌ను తిట్టిన నోటితోనే పొగడ్తలా..?

మొదటి పేజీ తరువాయి...

చెరిగిన జీవన్ రెడ్డి, నేడు పొగడ్తలు కురిపించడం ఆయన ద్వంద్వ నీతికి నిదర్శనమని ఆది శ్రీనివాస్ ఎద్దేవా చేశారు. అప్పట్లో ఆయన చేసిన విమర్శలకు, ఈ రోజు ఆయన తీరుకు వైఎస్సార్ ఆత్మ కూడా ఘోషిస్తుందని ఆది శ్రీనివాస్ వ్యాఖ్యానించారు.

ప్రాజెక్టులపై తప్పుడు ప్రచారం..

కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారానే వరద కాల్వ జీవనదిలా మారిందని, తుమ్మడిహట్టి ప్రాజెక్టుపై సీఎం రేవంత్ రెడ్డిది తప్పుడు వైఖరి అని జీవన్ రెడ్డి చేస్తున్న వాదనలను ఆది శ్రీనివాస్ ఖండించారు. బీఆర్ఎస్ హయాంలో ప్రాజెక్టుల పేరుతో జరిగిన అక్రమాలను కప్పిపుచ్చుకునేందుకే జీవన్ రెడ్డి ఇలాంటి అబద్ధాలను ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం పారదర్శకంగా పనులు చేస్తుంటే, ఓర్వలేకనే జీవన్ రెడ్డి బీఆర్ఎస్ అజెండాను అమలు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. రాజకీయాల్లో విలువలు ఉండాలని, పార్టీ మారినంత మాత్రాన వాస్తవాలను వక్రీకరించడం సరికాదని ఆయన జీవన్ రెడ్డికి హితవు పలికారు.

బయట మెరుపులు లోపల పురుగులు

మొదటి పేజీ తరువాయి...

తీవ్రమైన కడుపునొప్పి రావడంతో వారు శనివారం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో చికిత్స పొందారు. ఈ విషయం తెలుసుకున్న అధికారులు వెంటనే స్పందించి,బాధితులతో మరియు వైద్యులతో మాట్లాడి వివరాలు సేకరించారు. అనంతరం ఆ రెస్టారెంట్‌లో నిర్వహించిన క్షుణ్ణమైన తనిఖీల్లో అక్కడి అపరిశుభ్ర పరిస్థితులు అధికారులను విస్మయానికి గురిచేశాయి. వంటగదిలో ఈగలు,ఎలుకలు తిరుగుతుండటం, వంట గది ఆవరణ అంతటా దుర్వాసన వ్యాపించి ఉండటాన్ని అధికారులు గుర్తించారు. అంతేకాకుండా,వంట కోసం ఉపయోగిస్తున్న నూనెలో టీపీసీ విలువ నిర్ణీత 25శాతం పరిమితిని మించి ఉండటం,ముడి గుడ్లతో మయోనైస్ తయారు చేస్తున్నట్లు అనుమానాలు వ్యక్తమవడంతో అధికారులు తక్షణమే ఆ రెస్టారెంట్‌ను తాత్కాలికంగా మూసివేశారు. తదుపరి విశ్లేషణ కోసం ఆహార నమూనాలను ల్యాబ్‌కు పంపిన అధికారులు,భవిష్యత్తులో కార్యకలాపాలు ప్రారంభించాలంటే యాజమాన్యం తప్పనిసరిగా లోపాలను సరిదిద్దుకుని, పరిశుభ్రతా ప్రమాణాలు పాటించాలని స్పష్టం చేశారు.

నీచ రాజకీయాలకు పాల్పడ్డ బీఆర్ఎస్

మొదటి పేజీ తరువాయి...

గత ప్రభుత్వ హయాంలో అనిల్ కుమార్ యాదవ్ ఫోన్ ట్యాపింగ్‌కు గురైనట్లు గుర్తించిన పోలీసులు, ఇందుకు సంబంధించిన కొన్ని సాంకేతిక ఆధారాలను ఆయన ముందు ఉంచి స్టేట్‌మెంట్‌ను రికార్డ్ చేశారు. ఏ ఏ రోజుల్లో, ఏ సమయాల్లో ఫోన్ కాల్స్ ట్యాప్ చేశారనే వివరాలను అధికారులు ఆయనకు వివరించినట్లు తెలిసింది. ఇదే కేసులో అనిల్ కుమార్ యాదవ్ తండ్రి,మాజీ ఎంపీ అంజన్ కుమార్‌యాదవ్ ఫోన్ కూడా ట్యాపింగ్‌కు గురైనట్లు సిట్ నిర్ధారించింది. అయితే, ఆయన వయోభారం, ఆరోగ్య పరిస్థితుల దృష్ట్యా నేరుగా వారి ఇంటికే వెళ్లి స్టేట్‌మెంట్‌ను రికార్డ్ చేయాలని సిట్ అధికారులు నిర్ణయించారు.

గడప దాటకముందే పోలీసులు ఉండేవారు: ఎంపీ అనిల్ కుమార్

సిట్ విచారణ అనంతరం ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ మీడియాతో మాట్లాడారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై బీఆర్ఎస్ పార్టీపై ఆయన తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. 'గత ప్రభుత్వ హయాంలో బీఆర్ఎస్ పార్టీ అత్యంత నీచ రాజకీయాలకు పాల్పడింది. నా ఫోన్ ట్యాప్ అయినట్లు పోలీసులు గుర్తించి నన్ను విచారణకు పిలిచారు. ఏ రోజు, ఏ టైమ్‌కు ట్యాపింగ్ జరిగిందో కొన్ని కీలక ఆధారాలను నా ముందు ఉంచి వివరాలు అడిగారు. అప్పట్లో మా పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ఇచ్చిన ఆదేశాల ప్రకారం మేము పార్టీ కార్యక్రమాలను ఆర్గనైజ్ చేసేవాళ్లం. అయితే, మేము ఏదైనా కార్యక్రమం తలపెట్టి ఇంటోంచి గడప దాటకముందే మా ఇంటి ముందు పోలీసులు వాలిపోయేవారు. మాకు అప్పట్లో అస్సలు అర్థం కాలేదు.. మేము ప్లాన్ చేసుకున్న విషయాలు పోలీసులకు ఎలా తెలుస్తున్నాయా అని ఆశ్చర్యపోయేవాళ్లం. ఇప్పుడు సిట్ ఆధారాలు చూపిస్తుంటే అసలు విషయం అర్థమైంది'. అని అనిల్ కుమార్ యాదవ్ చెప్పారు.

తనతో పాటు తన తండ్రి అంజన్ కుమార్ యాదవ్ ఫోన్‌ను కూడా ట్యాప్ చేశారని అనిల్ కుమార్ మండిపడ్డారు. ఆయన స్టేట్‌మెంట్ తీసుకోవడానికి అధికారులు ఇంటికి వస్తామని చెప్పారని ఆయన వెల్లడించారు. ఈ ఫోన్ ట్యాపింగ్ వెనుక ఉన్న సూత్రధారులు, పాత్రధారులు ఎంతటివారైనా సరే చట్టపరంగా శిక్ష అనుభవించాల్సిందేనని ఆయన స్పష్టం చేశారు.

వానొస్తే...ఇంతేనా?

హైడ్రా, గ్రేటర్ మధ్య సమన్వయ లోపం

హైదరాబాద్ : భాగ్యనగరంలో వానాకాలం ముంచుకొస్తున్న తరుణంలో బల్దియా యంత్రాంగం, హైడ్రా చేసిన ముందస్తు ఏర్పాట్లలోని లోపాలు తొలి వర్షానికే పూర్తిగా బయటపడ్డాయి. వర్షాలొస్తున్నాయంటూ వివిధ ప్రభుత్వ శాఖలతో వరుస సమన్వయ సమావేశాలు నిర్వహించిన హైడ్రా కమిషనర్ రంగనాథ్.. క్షేత్రస్థాయిలో జరగాల్సిన సన్నద్ధతపై మాత్రం దృష్టి సారించలేదనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. వానాకాలం మొదలయ్యాక అత్యవసర బృందాలు, ఇతర యంత్రాంగం ఏర్పాటుకు టెండర్లు పిలవడం అధికారుల నిర్లక్ష్యానికి అద్దం పడుతోంది. మరోవైపు, హైడ్రా హడావుడి చూసి అంతా ఆ సంస్థే చూసుకుంటుందనే భావనతో నగరంలోని మూడు మున్సిపల్ కార్పొరేషన్లు చేతులెత్తేయడంతో సమన్వయ లోపం స్పష్టంగా కనిపించింది. దీని ఫలితంగా మంగళవారం కురిసిన వర్షానికి నగరవ్యాప్తంగా సుమారు మూడు లక్షల మంది వాహనదారులు అర్ధరాత్రి వరకు రోడ్లపైనే నరకయాతన అనుభవించారు. నగరంలో రోడ్లపై వరద నీరు నిలవకుండా జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో చేపట్టిన వరద నాలాల నిర్మాణం అసంపూర్తిగా మిగిలిపోవడం, నాలాల పూడికతీత పనులు సరిగా జరగకపోవడం ఈ ముంపునకు ప్రధాన కారణాలుగా నిలిచాయి. దీనికి తోడు ముంపు సమస్యను తక్షణమే సరిదిద్దే అత్యవసర బృందాలను సకాలంలో ఏర్పాటు చేయకపోవడం పరిస్థితిని మరింత తీవ్రం చేసింది. మే నెల ప్రారంభం నుండే హైడ్రా ఆధ్వర్యంలో వర్షకాల సన్నద్ధతపై సమావేశాలు నిర్వహించి, అధికారులకు సూచనలు చేసినప్పటికీ క్షేత్రస్థాయిలో పరిస్థితి మాత్రం ఆశించినట్లుగా లేదని ఈ ఒక్క వర్షంతో తేలిపోయింది. హైటెక్స్ సమీపంలోని జూబ్లీగార్డెన్ రోడ్డు నంబర్ 8 లో గతంలో భారీ వర్షం కురిస్తే 20 నిమిషాల పాటు వరద నీరు నిలిచేది. కానీ జూన్ 9న కురిసిన వర్షానికి ఇక్కడి కాలనీలు ఏకంగా నాలుగు గంటల పాటు వరద నీటిలో చిక్కుకుపోయాయి. రోడ్లపై నడుముల్లోతు నీరు చేరడంతో కార్లు, ఇతర వాహనాలు పూర్తిగా మునిగిపోయాయి. ఈ ప్రాంతంలో మీనాక్షి టవర్స్, వాసవి టవర్స్ వంటి భారీ బహుళ అంతస్తుల ప్రాజెక్టులు నిర్మించడంతో సహజ వరద నీటి ప్రవాహ మార్గాలన్నీ మూసుకుపోయాయి. వరద నాలాల సామర్థ్యం ప్రవాహ మార్గాల గురించి ఆలోచించకుండా ఉన్నతాధికారులు నిర్మాణాలకు అనుమతులు ఇవ్వడం, ఇంజనీరింగ్ లోపాలతో రోడ్లు వేయడమే ఈ దుస్థితికి కారణమని స్థానికులు మండిపడుతున్నారు. అర్ధరాత్రి వరకు రోడ్లపై కిలోమీటర్ల మేర ట్రాఫిక్ నిలిచిపోయినా, సహాయం చేయడానికి క్షేత్రస్థాయిలో అధికారులు ఎవరూ కనిపించకపోవడంపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

రోజంతా కరెంట్ కట్...

కొన్ని గంటల క్రితం కురిసిన ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం బల్దియా పరిధిలోని విద్యుత్ సరఫరా వ్యవస్థను దెబ్బతీసింది. విద్యుత్ ప్రధాన కార్యాలయాలకు కూతవేటు దూరంలో ఉన్న కాలనీలు సైతం 24 గంటలకు పైగా కరెంట్ లేక నరకయాతన పడ్డాయి. విపత్తులు తలెత్తినప్పుడు అన్ని విభాగాలు కలిసి యుద్ధప్రాతిపదికన పనులు చేపట్టాల్సి ఉన్నప్పటికీ, హైదరాబాద్ సెంట్రల్ సర్కిల్‌లోని సైఫాబాద్, ఆజామాబాద్ డివిజన్లలో అధికారుల తీవ్ర జాప్యం వల్ల వినియోగదారులు కరెంట్ లేక నానాపాట్లు పడ్డారు. ముషీరాబాద్, హిమాయత్‌నగర్, నారాయణగూడ ప్రాంతాల్లో మంగళవారం సాయంత్రం ఐదు గంటల సమయంలో ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం కురిసింది. ఈ వానకు పలు ప్రాంతాల్లో భారీ వృక్షాలు నేలకొరిగాయి. చెట్లు విరిగిపడటంతో ఇనుప విద్యుత్ స్తంభాలు వంగిపోయి, లైన్లు తెగిపడటంతో సరఫరా పూర్తిగా నిలిచిపోయింది. హైడ్రా, జీహెచ్ఎంసీ అత్యవసర సిబ్బంది రోడ్లపై పడిన చెట్లను వెంటనే తొలగించినప్పటికీ, విద్యుత్ సరఫరా పునరుద్ధరణలో అధికారులు తీవ్ర అలసత్వం ప్రదర్శించారని స్థానికులు ఆరోపిస్తున్నారు. గాంధీనగర్, హెబ్రోన్ చర్చి వీధి, వై జంక్షన్, విద్యానగర్, ఎస్‌బీఐ బ్యాంక్ వీధి, సీపీఎం మార్క్స్ భవన్ రాష్ట్ర కార్యాలయం వీధి, అడిక్‌మెట్ డివిజన్ ఆశీర్వాద్ అపార్ట్‌మెంట్ వీధి ప్రాంతాల్లో 24 గంటలు గడిచినా సరఫరా పునరుద్ధరించకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.

జోన్ల వారీగా దెబ్బతిన్న విద్యుత్ స్తంభాల వివరాలు:

హైదరాబాద్ సెంట్రల్: 56 స్తంభాలు

సికింద్రాబాద్: 11 స్తంభాలు

హైదరాబాద్ సౌత్: 10 స్తంభాలుసైబర్ సిటీ: 8 స్తంభాలు

ఐటీ ఉద్యోగులు, వ్యాపారుల ఇబ్బందులు

దీర్ఘకాలిక విద్యుత్ కోతల కారణంగా వర్క్ ఫ్రమ్ హోమ్ (ఇంటి నుంచి) పనిచేస్తున్న ఐటీ ఉద్యోగులు చార్జింగ్ లేక లాప్‌టాప్‌లు పనిచేయక, ఫోన్లు స్విచ్ ఆఫ్ అయి తీవ్ర ఇబ్బందులు పడ్డారు. మరోవైపు కేబుల్ వైర్లు తెగిపోవడంతో ఇంటర్నెట్ సేవలు కూడా పూర్తిగా నిలిచిపోయాయి. విద్యానగర్, గాంధీనగర్, అడిక్‌మెట్ ప్రాంతాల్లోని 50కి పైగా అపార్ట్‌మెంట్లు, 100కు పైగా ఇండ్లలో కరెంట్ కష్టాలు తలెత్తడంతో వ్యాపారులు అద్దెకు జనరేటర్లను తెచ్చుకుని వ్యాపారాలు సాగించాల్సిన పరిస్థితి ఏర్పడింది.

అపార్ట్‌మెంట్లలో లిఫ్టులు పనిచేయకపోవడంతో వృద్ధులు నానాయాతన పడ్డారు. కరెంట్ లేకపోవడంతో మోటార్లు నడవక ట్యాంకుల్లో నీరు అయిపోయి, తాగునీటితో పాటు కనీస అవసరాలకు తీవ్ర కొరత ఏర్పడింది.

మళ్లీ కవ్విస్తున్న పాకిస్తాన్

న్యూఢిల్లీ : గత ఏడాది సరిగ్గా ఇదే సమయానికి పాకిస్థాన్ నెత్తినోరూ మొత్తుకుంది. బ్బాబ్బాబూ మమ్మల్ని వదిలేయండి మీకు దండం పెడతాం అంటూ కాళ్లు పట్టుకుంది. చచ్చిన పామును ఏం చంపుతామని భారత్ బతుకుపో అంటూ వదిలిపెట్టింది. లేకుంటేనా పాకిస్థాన్ ప్రపంచ పటంలో ఉండేదే కాదు. భారత్ దయాదాక్షిణ్యాల మీద బతికిన పాకిస్థాన్ మళ్లీ పిచ్చి లేసిన కుక్క లాగా అరవడం మొదలుపెట్టింది. సరిహద్దుల్లో మళ్లీ కవ్వింపు చర్యలకు పాల్పడుతోంది. నిబంధనలు అతిక్రమించి జమ్మూలో భారత సైన్యం ఏర్పాటు చేసుకున్న చెక్ పోస్టుల ప్రాంతాలలో పాకిస్థాన్ సైన్యం ఈనెల 9న తెల్లవారుజామున డ్రోన్లను పంపించింది. ఆ డ్రోన్లను కూల్చివేయడానికి భారత సైన్యం 15 రౌండ్ల పాటు కాల్పులు జరపాల్సి వచ్చింది. అయితే ఆ డ్రోన్లు మళ్లీ పాకిస్థాన్ భూభాగంలోకి వెళ్లిపోయాయి. ప్రతిసారీ నిబంధనలు అతిక్రమించడం పాకిస్థాన్ కు అలవాటే. కాకపోతే పహల్గాం ఘటన తర్వాత భారత్ కట్టుదిట్టంగా భద్రతను ఏర్పాటు చేస్తోంది. సరిహద్దుల్లో చీమచిటుక్కుమన్నా తెలిసేలా సెక్యూరిటీ ఏర్పాటు చేసింది. అందువల్లే పాకిస్థాన్ డ్రోన్లపై భారత్ కాల్పులు జరిపింది. ఇలాంటి పనులు పాకిస్థాన్ ఎందుకు చేస్తోందంటే.. ప్రస్తుతం పాకిస్థాన్ లో అంతర్గత సంక్షోభాలు ఏర్పడ్డాయి. భారత్ జీలం, చినాబ్ నది ప్రవాహాలకు అడ్డుకట్ట వేసింది. దీంతో పాకిస్థాన్ లో వ్యవసాయం సాగే పరిస్థితి లేదు. పీవోకే లో పాకిస్థాన్ కు వ్యతిరేకంగా ఆందోళనలు జరుగుతున్నాయి. బలూచిస్థాన్ ఆర్మీ పాకిస్థాన్ కు చుక్కలుచూపిస్తోంది. ఆర్థిక సంక్షోభం కూడా పాకిస్థాన్ పాలకులను కలవరపాటుకు గురి చేస్తోంది. ఇవన్నీతగ్గిపోవాలంటే ఏదోఒకటి చేయాలి. భారత్ మీద దాడులు చేసినట్టు కలరింగ్ ఇస్తే అంతర్గత సంక్షోభాలను డైవర్ట్ చేయవచ్చని పాకిస్థాన్ భావిస్తోంది. అయితే ఆపరేషన్ సిందూరు జస్ట్ శాంపిల్ మాత్రమేనని.. ఈసారి పాకిస్థాన్ కయ్యానికి కాలు దువ్విత్తే.. లేపడానికి కాలు..దువ్వాడానికి చేయి ఉండవని భారతసైన్యం స్పష్టం చేస్తోంది. అంటే ఈలెక్కన పాకిస్థాన్ దేశాన్నిప్రపంచ పటం నుంచి తీసివేయడానికి భారత్ గట్టిగా ఫిక్స్ అయిందన్నమాట.

నేర పరిశోధనలో కొత్త అధ్యాయం

- సీఐడీ విభాగంలో అత్యాధునిక కంప్యూటర్ ల్యాబ్, షీ సైబర్ ల్యాబ్ ఆవిష్కరించిన డీజీపీ సి.వి. ఆనంద్

- కృత్రిమ మేధస్సు ఆధారిత స్మార్ట్ క్రైమ్ అనాలిటిక్స్ సిస్టమ్ ప్రారంభం

- నేర పరిశోధన, డేటా విశ్లేషణ, బాధితుల అభిప్రాయాల సేకరణలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం

హైదరాబాద్ : సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి చెందుతున్న తరుణంలో నేరాల స్వరూపం కూడా వేగంగా మారుతోందని, అలాంటి పరిస్థితుల్లో ఆధునిక సాంకేతికతను వినియోగించడమే సమర్థవంతమైన పోలీసింగ్‌కు మూల సూత్రమని రాష్ట్ర పోలీస్ డైరెక్టర్ జనరల్ (డీజీపీ) శ్రీ సి.వి. ఆనంద్ అన్నారు. నేర నియంత్రణ, దర్యాప్తు, సైబర్ నేరాల ఛేదన, డేటా విశ్లేషణ వంటి రంగాల్లో సాంకేతిక పరిజ్ఞానం కీలక పాత్ర పోషిస్తోందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో హైదరాబాద్‌లోని సీఐడీ ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన అత్యాధునిక కంప్యూటర్ ల్యాబ్‌తో పాటు షీ సైబర్ ల్యాబ్‌ను డీజీపీ శుక్రవారం నాడు ప్రారంభించారు. కృత్రిమ మేధస్సు ఆధారిత స్మార్ట్ క్రైమ్ అనాలిటిక్స్, డేటా మేనేజ్‌మెంట్, స్మార్ట్ కాన్ఫరెన్స్ సదుపాయాలతో రూపొందించిన ఈ వ్యవస్థ నేర పరిశోధనలో కొత్త ఒరవడికి నాంది పలుకుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో డీజీపీ మాట్లాడుతూ తెలంగాణ పోలీస్ శాఖ సాంకేతిక వినియోగంలో దేశవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు సాధించిందన్నారు. ప్రత్యేక రాష్ట్ర ఆవిర్భావం తర్వాత తెలంగాణ పోలీసులు వినూత్న ఆవిష్కరణలు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుంటూ దేశంలోని ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తున్నారని పేర్కొన్నారు. ముఖ్యంగా సైబర్ నేరాల నియంత్రణ, డిజిటల్ ఫోరెన్సిక్ దర్యాప్తు, డేటా ఆధారిత పోలీసింగ్, క్రైమ్ అనాలిటిక్స్ రంగాల్లో తెలంగాణ పోలీస్ శాఖ విశేష పురోగతి సాధించిందని తెలిపారు. ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించడంతో పాటు నేరాలపై వేగవంతమైన చర్యలు తీసుకునేందుకు తెలంగాణ పోలీస్ శాఖ నిరంతరం కొత్త సాంకేతిక వ్యవస్థలను అందుబాటులోకి తీసుకొస్తోందన్నారు. ఇటీవల ఏర్పాటు చేసిన 'టీ-స్పార్క్' వంటి సాంకేతిక బృందాలు పోలీసింగ్‌లో ఆధునిక విధానాలను ప్రవేశపెట్టడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయని వివరించారు.

జువ్వాడి నర్సింగా రావు ను సన్మానించిన జీవన్

ఇబ్రహీంపట్నం జూన్ 13 (ప్రజా కలం ప్రతినిధి)

ఇటీవల తెలంగాణ రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్ గా ఎన్నిక అయిన టువంటి కోరుట్ల నియోజకవర్గ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు చైర్మన్ అయిన తర్వాత మొదటిసారి కలిసిన డబ్బా కాంగ్రెస్ యువ నాయకుడు దేశెట్టీ జీవన్ మేట్పల్లి జువ్వాడి భవన్ లో శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జీవన్ మాట్లాడుతు నిత్యం పేదల కొరకు పాటుపడే నాయకుడు కోరుట్ల నీయోజక వర్గం అభివృద్ధే ధ్యేయంగా నిరంతరం పని చేస్తున్న మన ప్రియతమ నాయకులు జువ్వాడి నర్సింగరావు. మరెన్నో ఉత్తమ పదవులు పొందాలని ఆకాంక్షిస్తూ వారి న్యాయ కత్వంలో పార్టీని విజయోత్సవం వైపు నడిపించాలని మనస్ఫూర్తిగా కోరారు

యువత వ్యసనాలకు బానిస కావొద్దు

- మెట్పల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ సురేష్ బాబు

ఇబ్రహీంపట్నం జూన్ 13(ప్రజా కలం ప్రతినిధి) యువత చెడు వ్యసనాలకు అలవాటు పడి జీవితాలను పాడు చేసుకోవద్దని మెట్పల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ సురేష్ బాబు సూచించారు. ఇబ్రహీంపట్నం మండలంలోని వర్ష కొండ గ్రామంలో జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు మెట్పల్లి డి.ఎస్.పి రాములు సూచన మేరకు ఎస్సై నవీన్ కుమార్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మెట్పల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ సురేష్ బాబు పాల్గొని సైబర్ నేరాల పై, గంజాయి నిర్మూలన, ట్రాఫిక్ నియమాలు, సామాజిక రుగ్మతలు, మూఢనమ్మకాల పై అవగాహన కల్పించారు. ఆధునిక చట్టాలపై జరుగుతున్న పరిమాణాల దృశ్య జగిత్యాల జిల్లా పోలీస్ కళాబృందం వారిచే అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పొనకంటి వెంకట్, ఏపీఎం శంకర్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రత్యేక చొరవ

రుద్రంగి, జూన్ 13, (ప్రజాకలం ప్రతినిధి) రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండలం మానాల గ్రామంలో ప్రభుత్వ పాఠశాలల బలోపేతం లక్ష్యంగా గ్రామ

సర్పంచ్ బుర్ర శంకర్, ఉప సర్పంచ్ దాసరి అశోక్, ఉపాధ్యాయులు కలిసి ప్రత్యేక అడ్మిషన్ ప్రచార కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి తల్లిదండ్రులను కలుసుకుని ప్రభుత్వ పాఠశాలల్లో అందుబాటులో ఉన్న సౌకర్యాలు, నాణ్యమైన విద్య, ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫారాలు, మధ్యాహ్న భోజనం, బోధన తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని తల్లిదండ్రులను కోరుతూ అడ్మిషన్లు నమోదు చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మెరుగైన విద్యతో పాటు అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తున్నట్లు వివరించారు. గ్రామ ప్రజలు కూడా ప్రభుత్వ బడుల అభివృద్ధికి సహకరించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలలను మరింత బలోపేతం చేసి విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేయడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. ఈ కార్యక్రమంలో లక్కాకుల రమేష్,కొమ్ముల రవీందర్ రెడ్డి, బుర్ర తిరుపతి,ఎలామల గంగారెడ్డి,,జక్కుల శ్రీనివాస్, జక్కుల లక్ష్మీ నర్సయ్య, తుమ్ గంగాధర్,నాంచారి రాకేష్, చెదలు నవీన్,పాల గణేష్, చామంతుల యాదగిరి, జక్కు రాజేశం, బత్తుల లక్ష్మణ్ గ్రామస్థులు పాల్గొన్నారు.

ప్రజా సేవే మా లక్ష్యం

అభివృద్ధి లో చిన్నాపూర్ గ్రామాన్ని నెంబర్ వన్ గా నిలబెట్టాం

ఓర్వలేకనే ప్రతి పక్షాల కుట్ర - సర్పంచ్ గట్టు శారద-గంగారం

బుగ్గారం, జూన్ 13 : (ప్రజా కలం ప్రతినిధి)

జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం బుగ్గారం మండలం చిన్నాపూర్ గ్రామ సర్పంచ్ గట్టు శారద-గంగారం వీరిద్దరూ గత 20 సంవత్సరాల నుండి ప్రజాక్షేత్రం లో ఎలాంటి పదవులు లేకపోయినా ప్రజా సేవకై ముందున్నారు ఏనాడు పదవులు ఆశించలేదు ప్రజా క్షేమమే వారి అభివృద్ధి అని ముందుకెళ్లినవారు. ప్రజా బలమే మా బలం ప్రజా బలమే మా బలమని ప్రజాసేవకే మేము ప్రజల ఆశీర్వదిస్తే సర్పంచ్ గా గెలుపొందామని గట్టు శారద-గంగారం పేర్కొన్నారు. ఇదంతా మాజీ ప్రజా ప్రతినిధి కుట్ర గత నెల రోజుల నుండి కొంతమంది అమాయక ప్రజలను అడ్డుగా పెట్టుకొని రాజకీయంగా ఎదుర్కోలేక మా మీద నిరాధార మైన ఆరోపణలు చేస్తూ మమ్మల్ని ఇబ్బందులకు గురి చేస్తున్నారు. ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు. ఎన్ని కుట్రలు పన్నిన మేము కడిగిన ముత్యం లా ఉంటాం అని సర్పంచ్ అన్నారు. మండలం లోనే భారీ మెజారిటీ తో గెలిచాం గత సర్పంచ్ ఎన్నికల్లో ప్రజల ఆశీస్సుల తో భారీ మెజారిటీతో గెలిచాం. మండలం లోనే రికార్డు మెజారిటీతో ప్రజలు మమ్ములను ఆశీర్వదించారు రాజకీయంగా ఎదుర్కోలేకనే మా మీద కుట్ర పూరితంగా అమాయక ప్రజల ను అడ్డుపెట్టుకొని నిరాధారమైన ఆరోపణలు చేస్తున్నది ఓ మాజీ ప్రజా ప్రతినిధి ఆయన గతం లో చిన్నాపూర్ గ్రామానికి ప్రజా ప్రతినిధిగా పనిచేసినప్పుడు ఎన్నో అక్రమాలకు కేరాఫ్ అడ్రస్ గా పని చేశాడు పేద ప్రజల సొమ్మును దోచుకొని అక్రమ ఆస్తులను సంపాదించాడు మాకు ఉన్న ఆస్తులన్నీ తాతల తండ్రులు నాటివే మాకు ఉన్న భూములు ఇల్లు మా తండ్రి మాకిచ్చినవే అంతే తప్ప మేము పదవిని అడ్డుపెట్టుకొని సర్పంచిగా గెలిచిన నాటి నుండి ఎలాంటి ఆస్తులు సంపాదించుకోలేదు మాకు ఎలాంటి అవినీతి లేదు మేం ప్రజా శ్రేయస్సు కొరకు రాజకీయాలు చేస్తున్నాం అన వసర బదనాములు చేయడం మాకు రాదు. ఎన్ని కుట్రలు చేసినా ఏం కాదు ప్రజా ఆశీస్సులు ఉండగా ఎన్ని కుట్రలు చేసినా ఏం కాదని చిన్నాపూర్ గ్రామ సర్పంచ్ గట్టు శారద-గంగారం తెలిపారు.

అడ్వాన్స్డ్ టెక్నాలజీ నేర్చుకోవాలి

మెట్పల్లి:(కోరుట్ల) ప్రతినిధి జూన్ 13 (ప్రజా కలం)

మారుతున్న కాలానికి అనుగుణంగా సాంకేతిక పరిజ్ఞానం కొంతమంది విద్యార్థులకే పరిమితమవుతోందని, అందుబాటులోకి వచ్చిన ప్రతి అవకాశాన్ని వినియోగించుకుని గ్రామీణ విద్యార్థులు టెక్నాలజీని నేర్చుకోవాలని డాక్టర్ రఘు సూచించారు. రానున్న రోజుల్లో ఆధునిక సాంకేతిక నైపుణ్యాలు కలిగిన వారికి విస్తృతమైన ఉద్యోగ అవకాశాలు ఉంటాయని తెలిపారు. మెట్పల్లిలోని ఐక్యూ కంప్యూటర్ ఇన్స్టిట్యూట్‌లో శనివారం నిర్వహించిన విద్యార్థుల సర్టిఫికేట్ ప్రదానోత్సవ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఐక్యూ సీఈఓ యాసిన్, ఎండీ మహ్మద్ బిస్మిల్లా ఆధ్వర్యంలో మూడు జిల్లాలకు చెందిన గ్రామీణ విద్యార్థులకు రెండు నెలల పాటు టెక్ స్కిల్స్, సాఫ్ట్ స్కిల్స్‌పై శిక్షణ ఇవ్వడం అభినందనీయమన్నారు. ఈ శిక్షణ ద్వారా అందించిన సర్టిఫికేట్లు భవిష్యత్తులో ఉద్యోగ అవకాశాలను పెంచుతాయని, విద్యార్థులు వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు ఆధునిక సాంకేతిక రంగాల్లో ముందుకు రావాలని, కృత్రిమ మేధస్సు ఏఐ, మెషిన్ లెర్నింగ్, డిజిటల్ మీడియా వంటి అంశాలపై అవగాహన పెంపొందించుకోవాలని చెప్పారు.

ఈ నైపుణ్యాలు ఆదాయ మార్గాలను సృష్టించడమే కాకుండా సమాజంలో గౌరవాన్ని కూడా తీసుకువస్తాయని పేర్కొన్నారు. కొత్త విషయాలు, కొత్త టెక్నాలజీలను నేర్చుకోవడంలో ఎలాంటి రాజీ పడొద్దని విద్యార్థులకు సూచించారు. నైపుణ్యాలు కలిగిన యువతకు ఉద్యోగ అవకాశాలు, జాబ్ ప్లేస్‌మెంట్ల విషయంలో తనవంతు సహకారాన్ని అందిస్తానని హామీ ఇచ్చారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన వెలమ కార్పోరేషన్ చైర్మన్

మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి జూన్ 13 (ప్రజా కలం) పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం తెలంగాణ రాష్ట్ర వెల్మ కార్పొరేషన్ చైర్మన్ జువ్వాడి నర్సింగ రావు సీఎంఆర్ చెక్కులు మూడు మండలాల 47 మంది లబ్ధిదారులకు పంపిణీ చేశారు. అనంతరం లో 47 మందికి గాను 17లక్షల 72 వేల రూపాయలు విలువ గల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ చేశారు. అనంతరం మెట్ పల్లి పట్టణంలో గంగపుత్ర సంఘ అభివృద్ధి పనులకు, కోరుట్ల పట్టణంలో పెద్దమ్మ ఆలయ అభివృద్ధి కోరకు, ఇబ్రహీంపట్నం మండలం తిమ్మాపూర్ గ్రామంలోని గంగపుత్ర స్మశాన వాటిక దగ్గర 2 బోర్లను ఎస్ డి ఎఫ్ నిధుల నుండి నిధులు మంజూరు చేసి ప్రోసిడింగ్ పత్రాలను ఇవ్వడం అందించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో సీఎం రిలీఫ్ పండ్లు చెక్కులు అత్యధికంగా మంజూరు అవుతున్నాయని వెల్లడించారు. అత్యవసర పరిస్థితిలో ప్రైవేట్ హాస్పిటల్ లో చికిత్స పొందిన వారికి ఆర్థిక సహాయం చేయలనే ఉద్దేశంతో ఈ సీఎం రిలీఫ్ ఫండ్ ఆర్థికంగా కొంతమేర సహాయపడుతున్న

ఉద్దేశంతో అత్యధికంగా నిధులు మంజూరు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు.

మెట్పల్లి, కోరుట్ల పరిసర మండలాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక అత్యధిక చెక్కులు పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మెట్ పల్లి మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి, వైస్ చైర్మన్ ఓంకార్ నవీన్, పట్టణ కాంగ్రెస్ పార్టీ , కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు మూడు మండలాల సర్పంచులు ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు లబ్ధిదారులు పాల్గొన్నరు

ఇంటి నిర్మాణానికి అనుమతి మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ కు వినతి

- ఆన్లైన్ లో దరఖాస్తు చేసి 30 రోజులు గడిచిన ఇప్పటివరకు అనుమతి మంజూరు ఇవ్వలేదని

ధర్మారం, జూన్ 13 : (ప్రజా కలం ప్రతినిధి)

పెద్దపల్లి జిల్లా ధర్మారం మండల కేంద్రానికి చెందిన గుమ్ముల పద్మ తన ఇంటి నిర్మాణానికి అనుమతి మంజూరు చేయాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. తాను బెస్త సామాజిక వర్గానికి చెందిన నిరుపేద మహిళనని కూలి పనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్నానని ఆమె తెలిపారు. బొమ్మారెడ్డిపల్లి శివారు ధర్మారం గ్రామ పంచాయతీ పరిధి లోని సర్వే నంబర్ 178/3/2 లో 2 గుంటల భూమి ఉన్నది. ఈ స్థలాన్ని ఇతరుల వద్ద కొనుగోలు చేసి అందులో రేకులు వేశామని తన స్థలం లో నివాస గృహం నిర్మించు కునేందుకు సంబంధిత అధికారుల కు ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకున్నప్పటికీ 30 రోజులు గడిచినా ఇప్పటివరకు అనుమతి మంజూరు కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. నా స్థలం హద్దులు పుస్కూరి శ్రీనాథ్ రావు కు హద్దులు వేసి అక్కడ భూమి లేకున్నా అతని భూమి చెరువులో ఉండగా అతని సర్వే నం 178/1అ /డి/1/1/1కాగా నా సర్వే నంబర్ పై ఉన్న నా భూమికి అప్పటి కార్యదర్శి కారోబార్ లు కలిసి పూస్కూరి శ్రీనాథ్ రావు కు పర్మిషన్ ఇవ్వడం జరిగిందని కలెక్టర్ కు పిర్యాదు లో పేర్కొన్నారు. ధర్మారం లో పలువురు వ్యక్తులు ప్రభుత్వ భూములకు పట్టాలు పొంది నిర్మాణ అనుమతులు కూడా పొందారని తన దరఖాస్తును మాత్రం పెండింగ్ లో ఉంచడం వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదు ర్కొంటున్నానని తెలిపారు. నివాస గృహం నిర్మించుకు నేందుకు పర్మిషన్ లేక ఇబ్బందు లు పడుతున్నామని తన దరఖాస్తును అధికారులు సాను కూలంగా పరిశీలించి ఇంటి నిర్మాణానికి అవసరమైన అనుమతులు మంజూరు చేసి న్యాయం చేయాలని జిల్లా కలెక్టర్ ను గుమ్ముల పద్మ కోరారు.

ఘనంగా చింత చెట్టు శతాబ్ది ఉత్సవాలు

పెద్దపల్లి,జూన్13:(ప్రజాకలం జిల్లాప్రతినిధి) ప్రకృతిని ఆరాధించడం,పర్యావరణ పరిరక్షణకు పూనుకోవడం నేటి సమాజానికి ఎంతో అవసరమని పెద్దపల్లి జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్ సింగ్ అన్నారు.జూలపల్లి మండలం పెద్దాపూర్ గ్రామంలోని నాగర్ల పోచమ్మ తల్లి ఆలయం వద్ద ఉన్న చింత చెట్టుకు శతాబ్ది ఉత్సవాలు మరియు ప్రకృతి ప్రేమికుల సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రఘువీర్ సింగ్ హాజరై మాట్లాడుతూ పంచభూతాల్లో ఒకటైన గాలి ప్రాణికోటి మనుగడకు అత్యంత కీలకమని, అటువంటి ప్రాణవాయువును అందించే వృక్షాలకు వేడుకలు జరపడం చాలా గొప్ప విషయమని,ఆధునిక పోటీ ప్రపంచంలో మన మూలాలను,ప్రకృతిని గుర్తించి గౌరవించుకోవడం ఎంతో ఉత్తమం అని కొనియాడారు.వందేళ్ల చరిత్ర కలిగిన ఈ చింత చెట్టుకు శతాబ్ది ఉత్సవాలను నిర్వహించి,ప్రకృతిపై ప్రేమను చాటుకున్న నిర్వాహకులు పెద్దపల్లి కుమారయ్యను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం కుమారయ్యను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పెద్దాపూర్ గ్రామ సర్పంచ్ తొగరు శ్రీనివాస్, నిర్వాహకులు పెద్దపల్లి కుమారయ్య,నాయకులు పెద్దపల్లి రాజేందర్,సత్యసాగర్,పెద్దపల్లి ఆనంద్, వార్డు సభ్యులు పెసరు లచ్చయ్య,కల్లెపల్లి స్వామి,కల్లెపల్లి పోశాలు,కల్లెపల్లి మహేందర్,బుర్ర మహేష్,రంగు రాజ్ కుమార్,బైర ఎల్లయ్య, రఫిక్,కల్లెపల్లి అంజయ్య, బాలకృష్ణ,కొక్కుల భూమయ్య,అరుకోలు శంకర్ తదితరులతో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కు కృతజ్ఞతలు తెలిపిన గల్ఫ్ సంఘాలు

గల్ఫ్ కార్మిక లోకం రుణపడి ఉంటుందన్న గల్ఫ్ సంఘాల నాయకులు

నాడు మెటుపల్లి ఎమ్మెల్యే రాములు - నేడు చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

జగిత్యాల్ ప్రతినిధి జూన్ 13 (ప్రజా కలం)

బతుకుదెరువు కోసం దుబాయ్ వెళ్లిన గొల్లపల్లి తిరుపతి (తక్కలపల్లి, మల్యాల), సయ్యద్ సలీం (నమిలికొండ, కొడిమ్యాల), అబ్దుల్ రఫీక్ (గాజులపేట్, మెట్పల్లి పట్టణం) లు దుబాయ్ లో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందగా, వారి ముగ్గురి మృతదేహాలను స్వదేశానికి తరలించేందుకు ప్రభుత్వం తరఫున దుబాయ్ వచ్చిన చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కు ప్రవాసి మిత్ర లేబర్ యూనియన్ అధ్యక్షులు బత్తిని రాజాగౌడ్ కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ వలస బిడ్డల మృత దేహాలను ఇక్కడి నుండి స్వదేశానికి తీసుకోచ్చేందుకు దుబాయ్ లోని గల్ఫ్ సంఘాలతో పాటు దుబాయ్ దేశ ప్రతినిధులతో సంప్రదింపులు జరిపి మృతదేహాలను వెంటనే తరలించేందుకు ఏర్పాట్లను పర్యవేక్షించిన ఎంఎల్ఏ మేడిపల్లి సత్యంకు గల్ఫ్ కార్మిక లోకం రుణపడి ఉంటుందన్నారు.

దుబాయ్ లో 2004-09 లో గ్యాస్ సిలెండర్ పేలి ఈ ప్రాంతానికి చెందిన గల్ఫ్ కార్మికులు మృతి చెందారని అన్నారు. ఆ సమయంలో మెటుపల్లి ఎమ్మెల్యే గా ఉన్న కోమిరెడ్డి రాములు దుబాయ్ కి వచ్చిన సందర్భం గుర్తుకొస్తుందన్నారు. కోమిరెడ్డి రాములు, మేడిపల్లి సత్యం లను గల్ఫ్ కార్మికుల కుటుంబాలు గుర్తు పెట్టుకుంటాయని రాజా గౌడ్ అన్నారు.

బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

- మాజీ మంత్రి జీవన్ రెడ్డి

జగిత్యాల ప్రతినిధి జూన్ 13 (ప్రజాకలం)

జగిత్యాల పట్టణంలోని 40 వ వార్డులో రాచర్ల గంగాధర్ కు చెందిన ఇల్లు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో అగ్నిప్రమాదానికి గురి కావడంతో కాలిపోయిన ఇంటిని మాజీ మంత్రి బి ఆర్ ఎస్ పార్టీ జనరల్ సెక్రెటరీ తాటిపర్తి జీవన్ రెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన అధికారులతో ఫోన్ మాట్లాడారు. స్వయం ఉపాధితో జీవనం పొందే గంగాధర్ కుట్టుమిషన్ మరమ్మతులు చేయడం బట్టలు కుడుతు ఉపాధి పొందే నిరుపేద కుటుంబం అని అన్నారు. పూర్తిగా ఇల్లు కాలిపోవడం జరిగిందని ఇందులో 60 మిషన్లు కాలిపోవడం జరిగిందన్నారు. రాజీవ్ యువ వికాస్ పథకం ద్వారా రూ.10 లక్షల రూపాయలు అందించి బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలన్నారు. ఇల్లు పూర్తిగా కాలిపోయిందని, ఇందులో నివసించే పరిస్థితి లేదని, ఇందిరమ్మ ఇంటిని మంజూరు చేయాలన్నారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ అధికారులతో ఫోన్ లో మాట్లాడితే 8 లక్షల నుండి 10 లక్షల వరకు ఆస్తి నష్టం జరిగినట్టు తెలపడం జరిగిందన్నారు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని అన్నారు.

రిటైర్డ్ ఎండిఓ కుటుంబాన్ని పరామర్శించిన నాయకులు

మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి జూన్ 13 (ప్రజా కలం)

రిటైర్డ్ ఎండిఓ వేముల గంగ చిన్నయ్య రెండు రోజుల క్రితం ఆకస్మికంగా మృతి చెందగా, వారి కుటుంబాన్ని శనివారం బిజెపి సీనియర్ నాయకులు ఇల్లెందుల కృష్ణమాచారి, గడ్డం రాజరెడ్డి, కొండ్లెపు శ్రీనివాస్, వేముల రవి, వేముల కృష్ణ,జగ్గాసాగర్ శ్రీకొండ స్వామి దేవస్థానం చైర్మన్ తిరుపతిరెడ్డి, గ్రామ సర్పంచ్ పుల్ల జగన్ గౌడ్, మాస రాజేందర్ తదితరులు పరామర్శించారు ఈ సందర్భంగా వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

నేటి నుంచి అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ 6 వ సెమిస్టర్ పరీక్షలు ప్రారంభం

మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి జూన్ 13 (ప్రజా కలం) ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆదివారం మధ్యాహ్నం 2 గంటల నుంచి అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ స్టడీ సెంటర్ లో ఆరవ సెమిస్టర్ పరీక్షలు ప్రారంభం కానున్నాయని.ఈ పరీక్షల నిర్వహణ కోసం అన్ని ఏర్పాట్లు చేశామని ఆ కళాశాల స్టడీ సెంటర్ ప్రిన్సిపాల్, చీఫ్ సూపరింటెండెంట్ కే.వేంకయ్య స్టడీ సెంటర్ కో- ఆర్డినేటర్ డాక్టర్ బి. రాజేందర్ లు తెలిపారు. ఈ మేరకు శనివారం పరీక్షలకు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించారు.అనంతరం వారు మాట్లాడుతూ, ఆరవ సెమిస్టర్ పరీక్షలలో బీఏ, బీకాం, బీఎస్సీ విద్యార్థులు మొత్తం 66 మంది హాజరవుతున్నారని, వారికి హాల్ టికెట్లను పంపిణీ చేశామన్నారు. పరీక్షలను పకడ్బందీగా నిర్వహిస్తున్నామన్నారు. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ స్టడీ సెంటర్ లో పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించడానికి సహకరించాలని వారు విద్యార్థులను కోరారు.

కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ నియామకం

రుద్రంగి, జూన్ 13, (ప్రజాకలం ప్రతినిధి)

రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండలం మానాల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ కమిటీని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామ శాఖ అధ్యక్షుడిగా జూల దిలీప్, ఉపాధ్యక్షుడిగా బొర్రగల్ల రవి లను ఎన్నుకున్నారు. అలాగే రుద్రంగి మండల ఉపాధ్యక్షుడిగా జక్కుల శ్రీనివాస్‌ను ఎంపిక చేశారు. నూతన కమిటీ ఎన్నిక సందర్భంగా గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. నూతనంగా ఎన్నికైన నాయకులను శాలువాలతో ఘనంగా సన్మానించి, పూలమాలలు వేసి అభినందనలు తెలిపారు. పార్టీ బలోపేతానికి అంకితభావంతో పనిచేయాలని ఆకాంక్షించారు. నూతనంగా ఎన్నికైన గ్రామ శాఖ అధ్యక్షుడు జూల దిలీప్ మాట్లాడుతూ.. పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని, గ్రామంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కార్యకర్తలందరినీ కలుపుకొని పనిచేస్తానని తెలిపారు. పార్టీ అభివృద్ధికి కృషి చేస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి అంకితభావంతో పనిచేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి జక్కు మోహన్, ఉప సర్పంచ్ దాసరి అశోక్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కొమ్ముల రవీందర్ రెడ్డి, జక్కు వంశీ, జక్కుల లక్ష్మీ నర్సయ్య, జక్కు లింగారెడ్డి, తిక్క భూమయ్య, లక్కాకుల శ్రీనివాస్,ఇండ్ల లక్ష్మయ్య, నాంచారి రాకేష్, దాసరి శేఖర్, బాలు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ప్రజా కలం
ఆదివారం, జూన్ 14, 2026

ప్రమాదకరంగా మారుతున్న ఫెర్టిలిటీ రేటు

ఇటీవల ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ భారత్‌పై మరోసారి దృష్టి సారించారు. భారత్‌లో జనన రేటు రీప్లేస్‌మెంట్ లెవల్ కంటే తగ్గిపోయింది. చదువుకున్న, అత్యంత విద్యావంతులైన వర్గాల్లో ఇది చాలా సంవత్సరాలుగా జరుగుతోంది అని హెచ్చరించారు. 2024లో విడుదలైన లేటెస్ట్ సాంపుల్ రిజిస్ట్రేషన్ సిస్టమ్ (ఎస్ఆర్ఎస్) నివేదిక ప్రకారం భారతదేశ టోటల్ ఫర్టిలిటీ రేటు (టీఎఫ్ఆర్) 1.9కి పడిపోయింది. ఇది జనాభా స్థిరత్వానికి అవసరమైన 2.1 కంటే స్పష్టంగా తక్కువ. నాలుగైదు దశాబ్దాల క్రితం జనాభా గణనీయంగా పెరిగింది. "జనాభా బాంబు" అని ప్రపంచం భయపడిన భారత్ ఇప్పుడు జనాభా తగ్గుదల వైపు వేగంగా పయనిస్తోంది. ఇది మన సమాజం, ఆర్థిక వ్యవస్థ, భవిష్యత్ రూపురేఖలను పూర్తిగా మార్చగల ఒక మహత్తరమైన మలుపు. 1950?60లలో భారత్ ఫర్టిలిటీ రేటు 5.5 నుంచి 6 వరకు ఉండేది. అధిక మరణాల రేటు, వైద్య సదుపాయాల కొరత, వ్యవసాయ ఆధారిత జీవనం, ఉమ్మడి కుటుంబాలు, కుమారుడు సంతానం కోసం అనవసరమైన గర్భాలు ఇవన్నీ పెద్ద కుటుంబాలకు దోహదపడ్డాయి. పిల్లలు కుటుంబానికి శ్రమ బలం మాత్రమే కాకుండా, వృద్ధాప్యంలో భరోసా అని భావించారు. కానీ 1990ల నుంచి సమాజం వేగంగా మారింది. మహిళల విద్య, ఉద్యోగ అవకాశాలు, నగరీకరణ, పిల్లల పెంపకం ఖర్చులు (చదువు, ఆరోగ్యం, హౌసింగ్) ఇవన్నీ చిన్న కుటుంబాల వైపు మనస్తత్వాన్ని మార్చాయి. "ఒక్కడు/ఒక్కతే చాలు" అన్న భావన సామాన్యమైంది. ఫలితంగా 2024లో టీఎఫ్ఆర్ 1.9కు పడిపోయింది. ఇక్కడే మనకు అసలు సవాలు కనిపిస్తుంది. దక్షిణాది మరియు పశ్చిమ రాష్ట్రాల్లో ఫర్టిలిటీ రేటు ఇప్పటికే చాలా తక్కువగా ఉంది (తమిళనాడు, కర్ణాటక, కేరళ, ఆంధ్రప్రదేశ్‌లు 1.4?1.7 మధ్య ఉండగా, ఢిల్లీ వంటి నగరాలు 1.2 వరకు పడిపోయాయి. అయితే బీహార్ (2.9), ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్, ఝార్ఖండ్ వంటి ఆరు రాష్ట్రాలు మాత్రమే ఇంకా రీప్లేస్‌మెంట్ లెవల్‌పై ఉన్నాయి. ఈ ప్రాంతీయ అసమానత భవిష్యత్తులో రాజకీయ, ఆర్థిక, సామాజిక ఉద్రిక్తతలకు దారితీయవచ్చు. చైనా తన "ఒక్క పిల్లవాడు" విధానంతో యువ జనాభాను తగ్గించుకుంది. ఇప్పుడు అక్కడ వృద్ధుల సంఖ్య భారీగా పెరిగి, శ్రమ శక్తి తగ్గి, ఆర్థిక వ్యవస్థపై భారం పడుతోంది. జపాన్, దక్షిణ కొరియా, రష్యా వంటి దేశాలు ఇప్పటికే ఈ సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నాయి. భారత్ కూడా అదే మార్గంలో నడుస్తుందని మస్క్ హెచ్చరిక. మన దేశంలో డెమోగ్రాఫిక్ డివిడెండ్ అన్న ఆశలు ఇక త్వరలో ముగియవచ్చు. పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య తగ్గడం, ఉద్యోగుల కొరత, పెన్షన్, ఆరోగ్య సంరక్షణ ఖర్చులు పెరగడం, ఒక తరం మరొక తరానికి సహాయం చేసే సామాజిక చక్రం దెబ్బతినడం ఇవన్నీ రాబోయే దశాబ్దాల్లో మన ముందు నిలబడతాయి. అయినా ఇది పూర్తి విపత్తు కాదు. ఈ తగ్గుదలను పూర్తిగా ప్రమాదంగా చూడకూడదు. ఇది మహిళల సాధికారత, విద్య, ఆర్థిక అభివృద్ధి, కుటుంబ నియంత్రణ అవగాహన వంటి సానుకూల మార్పుల ఫలితం. పిల్లల సంఖ్య తగ్గడం వల్ల ప్రతి పిల్లవాడికి మంచి పోషణ, విద్య, ఆరోగ్యం ఇవ్వడం సాధ్యపడుతోంది. గుణాత్మక జనాభా అన్న లక్ష్యం సాధ్యమవుతోంది. భారత్ ఇప్పుడు ఒక చారిత్రక మలుపు వద్ద నిలబడి ఉంది. జనాభా పెరుగుదల సమస్య నుంచి జనాభా తగ్గుదల సవాలు వైపు మారుతోంది. ఇది భయపడాల్సిన విషయం కాదు, కానీ నిర్లక్ష్యం చేయాల్సిన విషయం కూడా కాదు. సమయం ఉంది. ఫెర్టిలిటీ క్లినిక్‌ల సమాచారం ప్రకారం, ఎగ్ ఫ్రీజింగ్‌లో కీలకమైన 'ఎగ్ రిట్రీవల్ సైకిల్' ప్రక్రియకు క్లినిక్‌ను బట్టి రూ. 1.2 లక్షల నుంచి రూ. 3.2 లక్షల వరకు ఖర్చవుతోంది. అనంతరం అండాలను భద్రపరచడానికి ప్రతి ఏడాది రూ. 10 వేల నుంచి రూ. 20 వేల వరకు చెల్లించాల్సి వస్తోంది. ఖర్చు ఎక్కువైనా భవిష్యత్తులో తల్లితనాన్ని కోల్పోకూడదనే ఉద్దేశంతో మహిళలు ఈ ప్రక్రియను ఎంచుకుంటున్నారు. వైద్యుల సూచనల ప్రకారం, 25 నుంచి 32 ఏళ్ల మధ్యలో ఎగ్ ఫ్రీజింగ్ చేయించుకోవడం ఉత్తమమని చెబుతున్నారు. 35 ఏళ్లు దాటిన తర్వాత అండాల నాణ్యత, సంఖ్య రెండూ తగ్గే అవకాశముందని హెచ్చరిస్తున్నారు. హార్మోన్ ఇంజెక్షన్ల వల్ల కొందరిలో ఉబ్బరం, భావోద్వేగ మార్పులు, అరుదుగా అండాశయ హైపర్ స్టిమ్యులేషన్ సిండ్రోమ్ వంటి సమస్యలు రావచ్చని నిపుణులు పేర్కొంటున్నారు. అలాగే శస్త్రచికిత్స సమయంలో రక్తస్రావం, ఇన్ఫెక్షన్ల ముప్పు కూడా ఉంటుందని వెల్లడించారు. అయితే ఆధునిక విట్రిఫికేషన్ సాంకేతికత వల్ల అండాలను ఎక్కువకాలం నాణ్యత తగ్గకుండా భద్రపరచడం సాధ్యమవుతోందని వైద్యులు తెలిపారు. 25-32 ఏళ్ల మధ్య వయసులో నిల్వ చేసిన అండాలతో భవిష్యత్తులో గర్భధారణ విజయశాతం 60 నుంచి 80 శాతం వరకు ఉండొచ్చని పేర్కొన్నారు. మహిళల వయసు, అండాల నాణ్యత, శీతలీకరణ పద్ధతులు వంటి అంశాలపై ఈ విజయశాతం ఆధారపడి ఉంటుందని వివరించారు. క్యాన్సర్ వంటి వ్యాధులతో బాధపడే మహిళలు చికిత్స ప్రారంభానికి ముందే తమ అండాలను ఫ్రీజ్ చేయించుకుంటున్నారని నిపుణులు చెబుతున్నారు. ఎందుకంటే కీమోథెరపీ, రేడియేషన్ వంటి చికిత్సల వల్ల సంతానోత్పత్తి సామర్థ్యం దెబ్బతినే ప్రమాదం ఉంది. మరోవైపు ఉద్యోగాలు చేసే యువతులు పెళ్లికి ముందే ఫెర్టిలిటీ నిపుణులను సంప్రదించి అండాల నిల్వపై అవగాహన పెంచుకుంటుండటం ప్రస్తుతం నగరాల్లో కొత్త ధోరణిగా మారుతోంది. సరైన విధానాలు, సమగ్ర ఆలోచన, సమతుల్య దృక్పథంతో ఈ మార్పును అవకాశంగా మలచుకోగలిగితే మన భవిష్యత్ తరాలు మన్నించే దేశంగా మారవచ్చు.

గ్రామాల్లో సామాజిక అంటరానితనం

- పెగడపల్లి ఘటనపై దళిత సంఘాల నిరసన ర్యాలీ

పెద్దపల్లి,జూన్ 13:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

పెద్దపల్లి జిల్లా కాల్వ శ్రీరాంపూర్ మండలం పెగడపల్లి గ్రామంలో దళితులపై జరుగుతున్న దాడులు,వివక్షపై బాధితులు మరియు దళిత సంఘాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి.గత నెలలో ఎల్లమ్మ బోనాల సందర్భంగా దళితులపై జరిగిన దాడి ఘటనలో, ఇప్పటివరకు నిందితులపై ఎటువంటి కఠిన చర్యలు తీసుకోకపోవడాన్ని నిరసిస్తూ శనివారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలో కేవీపీఎస్ ఆధ్వర్యంలో భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు.వ్యవసాయ మార్కెట్ నుంచి ప్రారంభమైన ఈ నిరసన ర్యాలీ,ప్రధాన వీధుల గుండా కొనసాగి డీసీపీ కార్యాలయానికి చేరుకుంది. ఈ సందర్భంగా కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి కల్లెపల్లి అశోక్ మాట్లాడుతూ గ్రామంలో దళితులను ఆలయంలోకి ప్రవేశించకుండా అడ్డుకోవడమే కాకుండా,దాడి జరిగినప్పటి నుండి నిందితులు బాధితులను నిరంతరం వేధిస్తున్నారని ఆరోపించారు. ముఖ్యంగా పని ప్రదేశాల్లో దళిత మహిళలను అసభ్యకరమైన పదజాలంతో దూషిస్తూ మానసిక క్షోభకు గురి చేస్తున్నారని,ఇటువంటి అమానవీయ చర్యలు సమాజానికి ప్రమాదకరమని ఆయన హెచ్చరించారు.గ్రామాల్లో శాంతిభద్రతలను,సోదరభావాన్ని కాపాడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని,దళితుల హక్కులను కాలరాస్తున్న వారిపై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసులతో పాటు కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు డీసీపీని కోరారు.బాధితులకు తక్షణమే రక్షణ కల్పించి,న్యాయం చేయాలని,లేనిపక్షంలో దళిత మరియు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్త ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా నాయకులు పల్లె సదానందం,అంబాల రాజేందర్,పాపయ్య, బొంకూరి కైలాసం,రామలక్ష్మి,జిల్లాల ప్రశాంత్,సతూరి అనిల్,పెగడపల్లి గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా పేదలకు చేయూత

- 135 మంది లబ్ధిదారులకు 28 లక్షల రూపాయల చెక్కుల పంపిణి చేసిన ఎమ్మెల్యే

నిర్మల్,జూన్ 13(ప్రజా కలం జిల్లా ప్రతినిధి): ముఖ్య మంత్రి సహాయనిధి ద్వారా అనారోగ్యం బారిన పడిన పేదలకు ప్రభుత్వం తరుపున చేయూతనివ్వడం జరుగుతుందని ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ అన్నారు.శనివారం భైంసా లోని ఎస్. ఎస్. జిన్నింగ్ ఇండస్ట్రీ లో 135 మంది లబ్ధిదారులకు 28 లక్షల 29 వేల 600 రూపాయలను చెక్కుల రూపం లో అందించిన సందర్భంగా అయన మాట్లాడారు. రాజకీయాలకు అతీతంగా పేద ప్రజలను అదుకోవడానికి తన క్యాంప్ కార్యాలయం లో సిఎం రిలీఫ్ ఫండ్ కోసం ప్రత్యేక సిబ్బంది ని నియమించి త్వరితగతిన చెక్కులను పంపిణి చేయడం జరుగుతుందన్నారు.ఇప్పటి వరకు గతం లో ఎన్నడు లేని విధంగా నియోజకవర్గం లో వేలాది మంది లబ్ధిదారులకు రెండున్నర సంవత్సరాల్లో కొట్లాది రూపాయలను ఇవ్వడం జరిగిందన్నారు.. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి అయన ధన్యవాదములు తెలిపారు.. విద్య, వైద్యం సాగు నీరు అందించడమే ధ్యేయంగా తాను ముందుకు సాగుతున్నాని చెప్పారు. అందులో భాగంగానే పలు అభివృద్ధి కార్యక్రమలకు పెద్ద మొత్తం లో నిధులు తేవడం జరిగింద న్నారు..కార్యక్రమం లో సీనియర్ నాయకులు, సర్పంచ్ లు,బిజెపి నాయకులు మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు..

ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనది

- జిల్లాలో ఒక్క అర్హుడైన ఓటరు కూడా ఓటు హక్కు కోల్పోకూడదు
- జూన్ 25 నుంచి జూలై 24 వరకు ఇంటింటి సర్వే నిర్వహించనున్న బీఎల్‌వోలు
- ప్రతి ఓటరు తప్పనిసరిగా ఎన్యూమరేషన్ ఫారాన్ని సమర్పించాలి
- జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులను అందజేసి మీడియా ప్రతినిధులతో ముఖా ముఖి మాట్లాడిన జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

ఖమ్మం, జూన్ 13(ప్రజా కలం న్యూస్)

ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, జిల్లాలో ఒక్క అర్హుడైన ఓటరు కూడా ఓటు హక్కు కోల్పోకుండా చూడటమే జిల్లా యంత్రాంగం లక్ష్యమని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తెలిపారు.

శనివారం కలెక్టరేట్ లో జర్నలిస్టులకు మంజురై ప్రింట్ అయిన అక్రిడిటేషన్ కార్డులను జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అందజేశారు. అంతకుముందు మీడియా ప్రతినిధులతో ప్రత్యేక ఇంటరాక్షన్ నిర్వహించి ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమం, ప్రత్యామ్నాయ పంటల సాగు తదితర అంశాలపై వివరించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 24 సంవత్సరాల తర్వాత ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. 2002 నాటి ఓటరు జాబితాతో ప్రస్తుత ఓటరు జాబితాను మ్యాపింగ్ చేయగా జిల్లాలో సుమారు 80 శాతం ఓటర్లు లింక్ అయ్యారని తెలిపారు. ఈ మ్యాపింగ్‌లో సుమారు 30 శాతం అనామలీలు గుర్తించబడగా, వాటన్నింటినీ క్షేత్రస్థాయిలో మరోసారి పరిశీలించి ధృవీకరిస్తామని చెప్పారు.

జూన్ 25 నుంచి జూలై 24 వరకు బూత్ స్థాయి అధికారులు ఇంటింటి సర్వే నిర్వహించి ప్రతి ఓటరు నుంచి ఎన్యూమరేషన్ ఫారాలను స్వీకరిస్తారని తెలిపారు. మ్యాపింగ్ అయిన ఓటర్లు కూడా తప్పనిసరిగా ఎన్యూమరేషన్ ఫారాన్ని సమర్పించాలని సూచించారు. ఫారం సమర్పించని పక్షంలో ఓటరు హక్కు కోల్పోయే అవకాశం ఉండవచ్చని, అందువల్ల ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా బీఎల్‌వోకు ఫారం అందించాలని కోరారు. ఇంటి పేర్లు, తండ్రి-కొడుకు పేర్లలో పోలికలు, వయస్సు వ్యత్యాసాలు తక్కువగా ఉండటం, ఇతర వివరాల్లో తేడాలు వంటి కారణాలతో, పేర్లలో లోపాలు ఉన్నా, ఇంటి పేరు మారినా, వ్యక్తిగత వివరాల్లో వ్యత్యాసాలు ఉన్నా అనామలీలుగా నమోదయ్యే అవకాశం ఉంటుందని చెప్పారు.

ప్రతి బూత్ స్థాయి అధికారి తమ పోలింగ్ స్టేషన్ పరిధిలోని అనామలీల జాబితాను తీసుకొని సంబంధిత ఓటర్లకు నోటీసులు జారీ చేయాలని సూచించారు. ప్రతి కేసును క్షేత్ర స్థాయిలో పరిశీలించి అవసరమైన పత్రాలు స్వీకరించి పరిష్కరించాలని తెలిపారు. ఈ మొత్తం ప్రక్రియను ఫోటోగ్రఫీ, వీడియోగ్రఫీ ఆధారాలతో భద్రపరచాలని ఎన్నికల సంఘం ఆదేశించిందన్నారు.

మ్యాపింగ్ కాని ఓటర్లు ఎన్యూమరేషన్ ఫారంతో పాటు ఎన్నికల సంఘం ఆమోదించిన 11 గుర్తింపు పత్రాల్లో ఏదో ఒకటి సమర్పించాలని తెలిపారు. అన్‌మ్యాప్డ్ ఓటర్ల ప్రస్తుత నివాస స్థితి, గ్రామంలో ఉన్నారా లేదా, జీవించి ఉన్నారా, మరణించారా, శాశ్వతంగా వలస వెళ్లారా వంటి వివరాలను సేకరిస్తామని తెలిపారు. 1987 జూలై 1కు ముందు భారతదేశంలో జన్మించిన వారు తమ స్వీయ గుర్తింపు లేదా జనన ఆధార పత్రాలు సమర్పిస్తే సరిపోతుందని తెలిపారు. 1987 జూలై 1 నుంచి 2004 డిసెంబర్ 2 మధ్య జన్మించిన వారు తమ పత్రాలతో పాటు తండ్రి లేదా తల్లి ఎవరి అయినా ఒకరి జనన లేదా గుర్తింపు పత్రం సమర్పించాల్సి ఉంటుందని చెప్పారు. 2004 డిసెంబర్ 2 తర్వాత జన్మించిన వారు తమ పత్రాలతో పాటు తండ్రి, తల్లి ఇద్దరి పత్రాలు సమర్పించాల్సి ఉంటుందని వివరించారు.

భారత ప్రజాస్వామ్య వ్యవస్థ ప్రపంచానికి ఆదర్శంగా నిలిచిందని కలెక్టర్ పేర్కొన్నారు. స్వాతంత్ర్యం అనంతరం ప్రతి పౌరుడికి సమాన ఓటు హక్కు కల్పించడం భారతదేశ బలమన్నారు. ఓటు హక్కు విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం ప్రదర్శించరాదని సూచించారు.

ఈ సందర్భంగా రైతు అంశాలపై స్పందిస్తూ, ఈ సీజన్‌లో వరి సాగు విస్తీర్ణాన్ని కొంత మేర తగ్గిస్తూ ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని, ముఖ్యంగా కాలువల టెయిల్ ఎండ్ ప్రాంతాలు, బోర్‌వెల్ ఆధారిత గ్రామాల్లో ఈ ఏడాది వర్షపాతం తక్కువగా ఉండే అవకాశం ఉన్నందున రైతులు ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించాలని సూచించారు. మీడియా ద్వారా ఇట్టి అంశాలపై విస్తృతంగా ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో మీడియా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

సమిష్టి కృషితోనే సమ్మె విజయం

- యూనియన్ అధ్యక్షులు కల్లేపల్లి రవి

పెద్దపల్లి,జూన్ 13:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

మార్బుల్,టైల్స్ అండ్ గ్రానైట్ యూనియన్ చేపట్టిన బంద్ కార్యక్రమం 5వ రోజుకు చేరుకుంది.జూన్10న ప్రారంభమై జూన్ 20 వరకు కొనసాగనున్న ఈ బంద్‌ను యూనియన్ అధ్యక్షులు కల్లేపల్లి రవి నేతృత్వంలో అత్యంత ప్రశాంతంగా నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో శనివారం శాంతినగర్,బంధంపల్లి,గొల్లపల్లి, రాఘవాపూర్,గౌరెడ్డిపేట,ముత్తారం,హనుమంతునిపేట,చీకురాయి గ్రామాల్లో పర్యటించిన రవి,బంద్ కొనసాగుతున్న తీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు.ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బంద్‌ను విజయవంతం చేస్తున్న మేస్త్రీలందరికీ ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు.ఇదే స్ఫూర్తితో రాబోయే మరో ఆరు రోజుల పాటు అందరూ సహకరించి బంద్‌ను విజయవంతం చేయాలని రవి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తిరుమల్,మధు,రవీందర్ రావు,శంకర్, రమేష్,మనీష్,లోకేష్,రాజేష్‌లతో పాటు ఇతర యూనియన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

నేరాల నియంత్రణలో ప్రజల సహకారం కీలకం

ఎస్ఐ కె.నరేష్ - పెద్దపల్లి పట్టణ ఎస్‌హెచ్‌ఓగా బాధ్యతల స్వీకరణ

పెద్దపల్లి,జూన్13:(ప్రజాకలం జిల్లాప్రతినిధి) పెద్దపల్లి పట్టణ పోలీస్ స్టేషన్ నూతన ఎస్‌హెచ్‌ఓగా కె.నరేష్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ,తన బాధ్యతలను అత్యంత నిబద్ధతతో నిర్వహిస్తానని తెలిపారు.ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ,వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు.పట్టణ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణే తన ప్రాథమిక బాధ్యతని ఎస్సై నరేష్ స్పష్టం చేశారు.చట్టాన్ని ఎవరైనా ఉల్లంఘిస్తే ఉపేక్షించేది లేదని,ముఖ్యంగా అసాంఘిక శక్తుల పట్ల కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు.పౌరుల ప్రాణ,ఆస్తి రక్షణకు తమ పోలీస్ విభాగం అత్యధిక ప్రాధాన్యతనిస్తుందని ఆయన పునరుద్ఘాటించారు.నేరాల నియంత్రణలో పోలీసులతో పాటు ప్రజల సహకారం ఎంతో కీలకమని ఎస్సై నరేష్ పేర్కొన్నారు.పట్టణంలో ఎవరైనా అనుమానాస్పదంగా కనిపిస్తే లేదా ఏదైనా అసాధారణ సంఘటనలు చోటుచేసుకుంటే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఆయన ప్రజలను కోరారు.సమాచారం అందించిన వారి వివరాలను అత్యంత గోప్యంగా ఉంచుతామని ఆయన భరోసా ఇచ్చారు.

జెంఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 35 రోజుల ఉచిత కుంగ్ ఫూ కరాటే శిక్షణ పూర్తి

- శిక్షణ పూర్తి చేసిన విద్యార్థుల కు బెల్టులు, సర్టిఫికెట్లు అందజేత
- ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎస్సై పులిచెర్ల ఉదయ్ కుమార్

ఎండపల్లి, జూన్ 13 : (ప్రజా కలం ప్రతినిధి) జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం ఎండపల్లి మండలం కొత్తపేట గ్రామం లో జె ఎం ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యం లో 35 రోజుల ఉచిత కుంగ్ ఫూ కరాటే శిక్షణ పూర్తి చేసుకుని దాదాపు 25 మంది విద్యార్థులు బెల్ట్ పోటీల లో పాల్గొనడం జరిగింది. ఈ పోటీలో గెలుపొందిన విద్యార్థుల కు ముఖ్యఅతిథిగా పాల్గొన్న వెల్గటూర్ ఎస్సై పులిచెర్ల ఉదయ్ కుమార్, జెఎంఆర్ ట్రస్ట్ అధినేత, కొత్తపేట గ్రామ సర్పంచ్ జీ రెడ్డి మహేందర్ రెడ్డి బెల్టులు, సర్టిపికేట్ లు అందించడం జరిగింది. ఈ కరాటే అనేది క్రమశిక్షణకు, పెద్దల పట్ల గౌరవాన్ని, ఆత్మరక్షణ కు ఉప యోగపడుతుందని ఎస్సై పులిచెర్ల ఉదయ్ కుమార్ వివరించారు కుంగ్ ఫూ కరాటే గ్రాండ్ మాస్టర్ రాజమల్లు మాట్లా డుతూ ఈ 35 రోజుల ఉచిత శిక్షణ ను ఇప్పటి తో మరిచి పోకుండా నిరంతరం ప్రతి రోజు ప్రాక్టీసు చెయ్యాలని కుంగ్ ఫూ కూడా క్రమశిక్షణ లో ఒక భాగమే అని పిల్లలకు వివరించడం జరిగింది. కుంగ్ ఫూ మాస్టర్ రమేష్ పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమం లో శ్రీనివాస్, గోపాల్ రావు, సంతోష్, రాజేశం, మల్లికార్జున్, లక్ష్మన్, రాజేందర్, మురళి, విద్యార్థుల తల్లి దండ్రులు, పాలక వర్గం, గ్రామ ప్రజలు, యువకులు పాల్గొన్నట్లు గ్రామ సర్పంచ్ జీరెడ్డి మహేందర్ రెడ్డి తెలిపారు.

నేడు విద్యుత్ ఉపకేంద్రం లో మరమ్మతుల దృశ్య విద్యుత్ కు అంతరాయం

- విద్యుత్ వినియోగదారులు, రైతులు సహకరించగలరని విజ్ఞప్తి
- రాజారాంపల్లి విద్యుత్ శాఖ ఏఈ బండి సమ్మయ్య

ఎండపల్లి, జూన్ 13 : (ప్రజా కలం ప్రతినిధి) జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం ఎండపల్లి మండలం పాతగూడూర్ గ్రామం లో నేడు విద్యుత్ ఉపకేంద్రం లో మరమ్మతుల దృశ్య విద్యుత్ కు అంతరాయం కలుగుతుందని రాజారాంపల్లి విద్యుత్ శాఖ ఏఈ బండి సమ్మయ్య వినియోగ దారులు, రైతులకు విజ్ఞప్తి చేశారు. ఆదివారం రోజున ఉదయం 9:30 నుండి 1:30 వరకు మరమ్మతుల దృశ్య కరెంటు సప్లై నిలిపివేస్తున్నట్లు పాతగూడూర్, రాజారాంపల్లి, సూరారం గ్రామాల లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు రాజారాంపల్లి విద్యుత్ శాఖ ఏఈ బండి సమ్మయ్య విద్యుత్ వినియోగదారులు, రైతులకు విజ్ఞప్తి చేశారు.

మంత్రి జూపల్లి కృష్ణారావుకు స్వాగతం పలికిన జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

నిర్మల్, జూన్ 13(ప్రజా కలం జిల్లా ప్రతినిధి): జిల్లాలో శనివారం నిర్వహించిన పలు కార్యక్రమాలలో పాల్గొనేందుకు వచ్చిన రాష్ట్ర ఎక్సైజ్, ప్రొహిబిషన్ శాఖ మంత్రి, జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావుకు జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అటవీ శాఖ వసతి గృహంలో పూల మొక్కను అందజేసి స్వాగతం పలికారు. అనంతరం మంత్రి జూపల్లి కృష్ణారావు పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ దేవీదాస్, డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి తదితర అధికారులు మంత్రికి స్వాగతం పలికారు. అనంతరం మంత్రి, జిల్లా కలెక్టర్, ఇతర అధికారులతో సమావేశమై జిల్లాకు సంబంధించిన పలు అంశాలపై చర్చించారు.

పి. నర్సారెడ్డి ప్రజాసేవ చిరస్మరణీయం: మంత్రి జూపల్లి

- ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారు
- నిస్వార్థ రాజకీయాలకు ఆయన నిలువెత్తు నిదర్శనం
- అభివృద్ధి, ప్రజాసేవలకే ఆయన జీవితాన్ని అంకితం చేశారు

నిర్మల్, జూన్, 13(ప్రజా కలం జిల్లా ప్రతినిధి): ప్రజా సేవను జీవిత ధ్యేయంగా చేసుకుని నిస్వార్థంగా పనిచేసిన మహానేత పొద్దుటూరి నర్సారెడ్డి (నర్సన్నబాపు) సేవలు చిరస్మరణీయమని మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. నిర్మల్ జిల్లా కేంద్రంలోని బస్టాండ్ ఎదురుగా ఉన్న పి. నర్సారెడ్డి విగ్రహానికి శనివారం ఆయన పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుడిగా, ప్రజాప్రతినిధిగా, మంత్రిగా నర్సారెడ్డి అందించిన సేవలు ఆదర్శప్రాయమని కొనియాడారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పీసీసీ అధ్యక్షుడిగా, మంత్రిగా, ఎంపీగా, ఎమ్మెల్యేగా ఆయన ప్రజలకు విశిష్ట సేవలందించారని గుర్తు చేశారు. స్వర్ణ ప్రాజెక్టు, దోనిగాం ప్రాజెక్టు, నిర్మల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఉట్నూర్ ఐటీడీఏ వంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలకు ఆయన కృషి చేశారని మంత్రి పేర్కొన్నారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా జీవించిన ఆయన ఆశయాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని అన్నారు. అనంతరం డా. బీఆర్. అంబేద్కర్ విగ్రహానికి మంత్రి జూపల్లి కృష్ణారావు పూలమాల వేసి నివాళులు అర్పించారు.

తెలంగాణ రాష్ట్ర మహాసభ మహిళా ఉపాధ్యక్ష లుగా కొదమూరు భాగ్యలక్ష్మి, కార్యవర్గ సభ్యురాలిగానాగ మల్లీశ్వరి



వైరా జూన్ 13(ప్రజా కలం న్యూస్)

తెలంగాణ రాష్ట్ర మహా సభ మహిళ లకు ఉపాధ్యక్షులుగా సభ్యురాలిగా గా వైరా కు చెందిన కొదమూరు భాగ్యలక్ష్మినాళ్ళ నాగమల్లేశ్వరి లను నియమిస్తూ నియామక పత్రాన్ని రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ మహిళ సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు రాయపూడి భవాని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్యవైశ్య మహాసభ కార్యక్రమాలోచురుకుగా పాల్గొంటామని వారు తెలిపారు మహాసభ కార్యక్రమాల్లో అందరూ చేరే విధంగా కృషి చేస్తామని వారు తెలిపారు. వనమా విశ్వేశ్వరరావు ద్వారా మాకు పదవుల లభించటం పట్ల వారు కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు వనమావిశ్వేశ్వరరావు ఆర్యవైశ్యమహాసభ రాష్ట్ర రాజకీయ కమిటీ వైస్ చైర్మన్ నూకల శ్రీనివాసరావు నూకల ప్రసాద్ రావు డాక్టర్ పెరుమాళ్ళ కృష్ణమూర్తి వజినే పల్లి చక్రవర్తి కొదమూరు రవి మిట్టపల్లి కిరణ్ కొల్లా రాంబాబు గజ్జల కృష్ణ రంగా వాసవి నూకల అన్నపూర్ణ రాయపూడి రజిని గజ్జల మణి మిట్టపల్లి మహాలక్ష్మి రాయల అన్నపూర్ణ తదితరులు హర్షశీ ప్రకటించారు.

బేల్తరోడాలో బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే భోస్లే నారాయణ్ రావు పటేల్

తానూర్, జూన్ 13 (ప్రజా కలం): ముధోల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే భోస్లే నారాయణ్ రావు పటేల్ శనివారం తానూర్ మండలంలోని బేల్తరోడా గ్రామాన్ని సందర్శించారు, గ్రామానికి చెందిన సాయినాథ్ గౌడ్ తండ్రి ఇటీవల మరణించిన విషయం తెలుసుకున్న ఆయన, శనివారం వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు, ఈ సందర్భంగా సాయినాథ్ గౌడ్ కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, వారికి ధైర్యం చెప్పారు, తాము ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసా ఇచ్చారు,ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శంకర్ చంద్రే, తానూర్ మండల అధ్యక్షులు పుండ్లిక్, మాజీ కో-ఆప్షన్ సభ్యులు చంద్రకాంత్, నాయకులు గోవింద్ పటేల్, మధు పటేల్, అట్టల్ దేవీదాస్, బెంబర్ సర్పంచ్ లక్ష్మణ్, కుబీర్ మండల అధ్యక్షులు బషీర్, బంక బాబు, ముధోల్ మండల అధ్యక్షులు గంగారెడ్డి, శ్రీనివాస్ లతో పాటు వివిధ గ్రామాల సర్పంచ్‌లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



12 ఏళ్ల మైనర్ బాలికపై అఘాయిత్యం

- బాధిత బాలికకు మరియు కుటుంబానికి న్యాయం చేయాలని కలెక్టర్‌కు ఎమ్మెల్సీ తాతా మధు, మాజీ ఎమ్మెల్యే సంద్ర వెంకట వీరయ్య డిమాండ్

ఖమ్మం జూన్ 13(ప్రజా కలం న్యూస్)

ఖమ్మం జిల్లాలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం, బాధితులకు న్యాయం చేకూర్చడమే ధ్యేయంగా ఖమ్మం జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ తాతా మధుసూదన్, మాజీ శాసనసభ్యులు సంద్ర వెంకట వీరయ్య ఈరోజు జిల్లా కలెక్టర్ ని కలిసి పలు కీలక ప్రజా సమస్యలపై వినతిపత్రాలు అందజేశారు.

ఈ సందర్భంగా వారు జిల్లాలో పెండింగ్‌లో ఉన్న పలు ప్రధాన సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు.

1. మైనర్ బాలికపై అఘాయిత్యం – బాధిత కుటుంబానికి తక్షణ సహాయం అందించాలి

ఇటీవల జిల్లాలో చోటుచేసుకున్న 12 ఏళ్ల మైనర్ బాలికపై జరిగిన అఘాయిత్యం ఘటనపై ఎమ్మెల్సీ తాతా మధు, మాజీ ఎమ్మెల్యే సంద్ర వెంకట వీరయ్య తీవ్ర ఆవేదన, ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ దారుణానికి ఒడిగట్టిన నిందితుడిపై కఠిన చట్టాల ప్రకారం తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. నిస్సహాయ స్థితిలో ఉన్న బాధిత కుటుంబానికి ప్రభుత్వం మరియు జిల్లా యంత్రాంగం అండగా నిలవాలని కోరారు. బాధిత కుటుంబంలో ఒకరికి ఉద్యోగ అవకాశం కల్పించాలని, అలాగే తక్షణ ఆర్థిక సహాయం మరియు మెరుగైన వైద్య సేవలు ఉచితంగా అందించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌కు ప్రత్యేక రిప్రజెంటేషన్ సమర్పించారు.

2. కాంగ్రెస్ నాయకులు అభివృద్ధిని అడ్డుకుంటే ప్రజలు తగిన బుద్ధి చెప్తారు: ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ హెచ్చరిక

అంతకుముందు కొణిజర్ల మండలం తుమ్మలపల్లి గ్రామంలోని పగిడేరు వాగుపై రూ. 75 లక్షల పరిపాలన అనుమతులతో నిర్మాణంలో ఉన్న లో-లెవెల్ బ్రిడ్జి పనులను ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ గారు స్థానిక నాయకులు, రైతులతో కలిసి పరిశీలించారు. అధికారులను బెదిరించడం దుర్మార్గం: అధికారులు మార్కింగ్ ఇచ్చి ప్రారంభించిన ఈ బ్రిడ్జి పనులను కొంతమంది కాంగ్రెస్ నాయకులు కావాలనే అడ్డుకుంటున్నారని, పనులు చేస్తే సస్పెండ్ చేయిస్తాం, బదిలీలు చేయిస్తామని అధికారులను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని రైతులు ఎమ్మెల్సీ దృష్టికి తెచ్చారు. దీనిపై ఎమ్మెల్సీ ఆగ్రహం వ్యక్తం చేస్తూ, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఈ రెండున్నర సంవత్సరాల కాలంలో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా, ప్రజా ఉపయోగకరమైన బ్రిడ్జి పనులను ఆటంకపరచడం సిగ్గుచేటన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం సోయి తెచ్చుకోకపోతే రాబోయే ఎన్నికల్లో ప్రజలు కర్రుకాల్చి వాత పెట్టడం ఖాయమని హెచ్చరించారు.

రైతులకు సకాలంలో యూరియా, విత్తనాలు: ప్రస్తుత వ్యవసాయ సీజన్‌ను దృష్టిలో ఉంచుకొని రైతులకు ఎరువులు, విత్తనాలు సకాలంలో అందించాలని, యూరియాను యాప్‌ల ద్వారా కాకుండా నేరుగా షాపుల ద్వారానే, రైతు పాస్‌బుక్కులతో సంబంధం లేకుండా ప్రతి రైతుకు సరిపడా పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు.

3. ఇందిరమ్మ ఇళ్ల కమిటీ చైర్మన్లుగా సర్పంచులకే బాధ్యతలు ఇవ్వాలి.

గతంలో సర్పంచ్‌లు లేనప్పుడు ఇందిరమ్మ ఇళ్ల కమిటీలకు స్పెషల్ ఆఫీసర్లు చైర్మన్‌గా వ్యవహరించారని, అయితే ఇప్పుడు కొత్తగా సర్పంచులు బాధ్యతలు స్వీకరించినందున నిబంధనల ప్రకారం సర్పంచులే ఇందిరమ్మ కమిటీకి చైర్మన్‌గా వ్యవహరించాలని కోరారు. ప్రస్తుత కమిటీలు సర్పంచులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా ఏకపక్షంగా వ్యవహరిస్తున్నాయని, అలా కాకుండా పూర్తి పారదర్శకతతో అర్హత కలిగిన ప్రతి లబ్ధిదారునికి ఇందిరమ్మ ఇళ్లు శాంక్షన్ అయ్యేలా చూడాలని కోరారు.

4. గృహలక్ష్మి లబ్ధిదారులను ఇందిరమ్మ ఇళ్ల పథకంలో చేర్చాలి.

గత ప్రభుత్వంలో 'గృహలక్ష్మి' పథకం కింద మంజూరై, ప్రస్తుతం లెంటిల్ లెవెల్ (గ్రౌండ్ లెవెల్) మరియు పిల్లర్ లెవెల్ (గ్రౌండ్ లెవెల్) వరకు ఇళ్లు కట్టి నిధులు రాక పనులు ఆగిపోయిన పేద ప్రజల సమస్యను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ఆయా సగం తయారైన నిర్మాణాలను కూడా ప్రస్తుత ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద కవర్ చేసి, వారికి నిధులు మంజూరు చేసి ఇళ్లు పూర్తయ్యేలా చూడాలని వినతిపత్రం ఇచ్చారు.

5. దెందుకూరు రైతాంగ భూముల్లో రైల్వే అక్రమ హద్దు రాళ్ల తొలగింపు చేయాలని కోరారు.

మధిర నియోజకవర్గం, దెందుకూరు గ్రామం రెవెన్యూ పరిధిలోని డౌన్లైన్ సర్వేలో రైల్వే అధికారులు, కాంట్రాక్టర్లు తమ పరిధి దాటి రైతుల పట్టా భూముల్లో అక్రమంగా హద్దు రాళ్లు పాతడంపై రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్నారని కలెక్టర్‌కు వివరించారు.

సంయుక్త సర్వే నిర్వహించాలి: రైల్వే వారు, రెవెన్యూ అధికారులు ఇద్దరూ కలిసి ఉమ్మడిగా రీ-సర్వే నిర్వహించి, రైతుల భూముల్లో అక్రమంగా పాతిన హద్దు రాళ్లను తక్షణమే తీసివేయాలని కోరారు. 1965లో రైల్వే వారు సేకరించిన భూములు పోను, మిగిలిన రైతుల భూములను వారి పాస్ పుస్తకాల ప్రకారం రైతులకు అప్పగించే వరకు రైల్వే అధికారులు ప్రస్తుత పనులను నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు బెల్లం వేణుగోపాల్, ఉన్నం బ్రహ్మయ్య, పాల వెంకట్ రెడ్డి, భాషబోయిన వీరన్న, నాయకులు పోట్ల శ్రీనివాసరావు, దేరంగుల బ్రహ్మం, దేరంగుల వెంకటరమణ, పగుట్ల వేంకటేశ్వర రావు, రెంటాల ఆనంద్, లింగాల కృష్ణ, చుంచు విజయ్ కుమార్, దుర్గయ్య, గవర్రాజు శంకర్ రాజు లతో పాటు కొణిజర్ల, సత్తుపల్లి, మధిర, ఖమ్మం రూరల్ మండలాలకు చెందిన ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు, రైతులు పాల్గొన్నారు.

నూతన ఎస్సైలను సన్మానించిన కాంగ్రెస్ నాయకులు

మల్హార్, జూన్ 13 ప్రజాకలం ప్రతినిధి...

మల్హార్ రావు మండల పరిధిలోని కొయ్యూరు నూతన ఎస్ఐలుగా బాధ్యతలు స్వీకరించిన మహేందర్ కుమార్, ఎస్సై-2 కళ్యాణ్‌లను శనివారం కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు ఐత రాజిరెడ్డి, కొయ్యూరు సర్పంచ్ కొండ రాజమ్మ, తాడిచెర్ల సర్పంచ్ బండి స్వామి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన ఎస్సైలకు వారు పుష్పగుచ్ఛాలు అందించి, శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మండలంలోని పలు సమస్యలను, శాంతిభద్రతల పరిస్థితులను ఎస్సైల దృష్టికి

తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ఆంజనేయ స్వామి ఆలయానికి రూ.20 వేల విరాళం

- అందజేసిన తాడిచర్ల పీఏసీఎస్ చైర్మన్ ఇప్ప మొండయ్య
- స్వామివారి కృపతో రైతులు, ప్రజలు సుభిక్షంగా ఉండాలని ఆకాంక్ష

మల్హార్, జూన్ 13 ప్రజాకలం ప్రతినిధి... మండల పరిధిలోని వల్లెంకుంట గ్రామంలో వెలిసిన శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయ ధ్వజస్తంభ పునఃప్రతిష్టాపన మహోత్సవానికి తాడిచెర్ల పీఏసీఎస్ చైర్మన్ ఇప్ప మొండయ్య శనివారం రూ. 20,016 ఆర్థిక సహాయాన్ని విరాళంగా అందజేశారు. ఈ మేరకు ఆలయ కమిటీ సభ్యులకు ఆయన నగదును స్వయంగా అప్పగించారు. ఈ సందర్భంగా చైర్మన్ ఇప్ప మొండయ్య మాట్లాడుతూ దేవాలయాల అభివృద్ధి, పునర్నిర్మాణ కార్యక్రమాల్లో భాగస్వాములు కావడం పూర్వజన్మ సుకృతమని పేర్కొన్నారు. గ్రామాల్లో ప్రజలు భక్తిభావాన్ని పెంపొందించుకోవాలని, ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని తెలిపారు. దేవాలయ ఉత్సవాలు గ్రామాల్లో ప్రజలందరినీ ఒకతాటిపైకి తెచ్చి ఐక్యతను పెంచుతాయని కొనియాడారు. ఆంజనేయ స్వామివారి కృపతో తాడిచెర్ల సహకార సంఘం పరిధిలోని రైతులు, వల్లెంకుంట గ్రామ ప్రజలు ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆయన ఆకాంక్షించారు. చైర్మన్ ఇప్ప మొండయ్య చేసిన ఈ ఆర్థిక సహాయానికి ఆలయ కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఐత రాజిరెడ్డి, ఆలయ కమిటీ ప్రతినిధులు, గ్రామ ప్రముఖులు, భక్తులు పాల్గొన్నారు.

నిర్మల్‌లో ఎల్‌వీ ప్రసాద్ కంటి పరీక్ష కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి జూపల్లి కృష్ణారావు

నిర్మల్, జూన్ 13(ప్రజా కలం జిల్లా ప్రతినిధి):

ప్రజలకు నాణ్యమైన నేత్ర వైద్య సేవలను అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతో నిర్మల్ పట్టణంలో ఎల్‌వీ ప్రసాద్ ఐ ఇన్‌స్టిట్యూట్ – కూచాడి సత్యమ్మ ప్రకాశ్‌రావు కంటి పరీక్ష కేంద్రాన్ని పర్యాటక, సాంస్కృతిక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మారుమూల ప్రాంతాల్లో కంటి సమస్యలతో బాధపడుతున్న ప్రజలు వైద్యం కోసం సుదూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా నిర్మల్‌లోనే కంటి పరీక్షలు చేయించుకునే అవకాశం కల్పించడం సంతోషకరమన్నారు. ఈ కేంద్రం ద్వారా ప్రారంభ దశలోనే కంటి సంబంధిత సమస్యలను గుర్తించి తగిన వైద్యం పొందవచ్చని తెలిపారు. క్లిష్టతరమైన నేత్ర సమస్యలు ఉన్నవారు హైదరాబాద్‌లోని ఎల్‌వీ ప్రసాద్ కంటి ఆస్పత్రి నిపుణుల సేవలను పొందేలా ఈ కేంద్రం వారధిగా పనిచేస్తుందని మంత్రి పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన ఆరోగ్య సేవలను చేరువ చేయడంలో ఇటువంటి కేంద్రాలు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కూచాడి శ్రీహరి రావు, మున్సిపల్ వైస్ చైర్మన్ అప్పాల గణేష్, ఇతర ప్రజాప్రతినిధులు, వైద్యులు, ఎల్‌వీ ప్రసాద్ ఐ ఇన్‌స్టిట్యూట్ ప్రతినిధులు, స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.

ఈనెల 14న అయిజ లో విద్యుత్ సరఫరా నిలిపివేత : ఏ డి ఈ సీలి గోవిందు

అలంపూర్ ప్రజా కలం న్యూస్: అయిజలో 132/33 కేవీ సబ్-స్టేషన్ పరిధిలో ఆదివారం నిర్వహణ పనులు చేపట్టనున్నట్లు ఏడీఈ సీలీ గోవింద్ వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, లైన్ మెయింటెనెన్స్ మరియు చెట్ల కొమ్మల తొలగింపు పనుల కారణంగా మధ్యాహ్నం 3 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగనుందని తెలిపారు. మల్దకల్ మండల పరిధిలోని తాటికుంట, నాగర్ దొడ్డి, మద్దెలబండ సబ్-స్టేషన్ల పరిధిలోని గ్రామాల ప్రజలు ఈ విషయాన్ని గమనించి విద్యుత్ శాఖకు సహకరించాలని కోరారు.

పూటన్‌పల్లి వద్ద కోర్టు నిర్మాణం చేపట్టాలి

- విద్యార్థి, యువజన సంఘాల నాయకులు

అలంపూర్ (ప్రజా కలం న్యూస్)

జోగులాంబ గద్వాల్ జిల్లా కేంద్రంలోని పూటన్‌పల్లి సమీపంలో ప్రతిపాదిత కోర్టు స్థలాన్ని శనివారం విద్యార్థి, యువజన సంఘాల నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పూటన్‌పల్లి ప్రాంతంలో కోర్టు నిర్మాణం చేపడితే జిల్లా ప్రజలకు న్యాయ సేవలు మరింత సులభంగా అందుబాటులోకి వస్తాయని తెలిపారు. అలాగే కోర్టు నిర్మాణం వల్ల ఆ ప్రాంతంలో మౌలిక సదుపాయాలు అభివృద్ధి చెంది, వ్యాపార ఇతర అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతమై గద్వాల్ పట్టణ అభివృద్ధికి దోహదపడుతాయని పేర్కొన్నారు. ప్రజల అవసరాలు, భవిష్యత్ అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం వెంటనే కోర్టు నిర్మాణ పనులను ప్రారంభించాలని వారు డిమాండ్ చేశారు.

సామాజిక న్యాయం, రాజ్యాధికారమే లక్ష్యం

- భూపాలపల్లి జిల్లా సభను విజయవంతం చేయాలి...
- బిసి, ఎస్సీ, ఎస్టీ జేఏసీ పిలుపు...

మల్హార్, జూన్ 13 ప్రజాకలం ప్రతినిధి... ధర్మ సమాజ్ పార్టీ మద్దతుతో,బిసి, ఎస్సీ, ఎస్టీ జాక్ ఆధ్వర్యంలో మండల కేంద్రమైన తాడిచర్ల లో శనివారం బిసి, ఎస్సీ, ఎస్టీ జాక్ సమావేశ కార్యక్రమం జరిగింది. "సామాజిక న్యాయం – రాజ్యాధికారం" లక్ష్యంగా ఈ నెల 26వ తేదీన భూపాలపల్లి జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న భారీ బహిరంగ సభకు సంబంధించిన కరపత్రాలను నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బిసి , ఎస్సీ , ఎస్టీ -జాక్ భూపాలపల్లి జిల్లా కన్వీనర్ రాదండి దేవేందర్, కో-ఆర్డినేటర్ కొత్తూరి రవీం దర్ మాట్లాడారు. రాష్ట్రం లోని బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాల ప్రజలు సామాజిక న్యాయం, రాజకీయ భాగస్వామ్యం కోసం ఐక్యంగా ముందుకు రావాల్సిన అవసరం ఉందన్నారు. భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన

తర్వాత వెనుకబడిన వర్గాల జీవితాల్లో కొంత మార్పు వచ్చినప్పటికీ, పూర్తి స్థాయి సామాజిక, ఆర్థిక, రాజకీయ సాధికారత ఇంకా అందలేదని వారు పేర్కొన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాలకు జనాభా నిష్పత్తి మేరకు అవకాశాలు, వాటా, రాజ్యాధికారం దక్కాలని వారు డిమాండ్ చేశారు.

ఈ నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా ప్రజల్లో చైతన్యం కల్పిస్తూ నిర్వహిస్తున్న కార్యక్రమాలలో భాగంగా జూన్ 26న భూపాలపల్లి జిల్లా కేంద్రంలో భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సభను విజయవంతం చేయడానికి అన్ని వర్గాల ప్రజలు, ప్రజాస్వామ్యవాదులు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిసి, ఎస్సీ, ఎస్టీ -జాక్ జిల్లా కో-కన్వీనర్లు అజ్మీరా సమ్మయ్య నాయక్, జోగుల సమ్మయ్య, చిన్నతూండ్ల ఉపసర్పంచ్ పులిగంటి రాములు, మాజీ సర్పంచి సమ్మయ్య, సుంకరి రాణి, మాజీ సర్పంచ్ మొగిలి, బండి రాజన్న, మీరా, చంద్రు నాయక్, చెక్కు లక్ష్మయ్య, అజ్మీర దేవేందర్, మాజీ సర్పంచ్ పులిగంటి నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

మల్కాజిగిరి పరిధిలో భారీ వర్షాలు

: క్షేత్రస్థాయిలో పర్యటించిన సీపీ సుమతి, కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి

కంటోన్మెంట్: ప్రజాకలం ప్రతినిధి

మల్కాజిగిరి పోలీస్ కమిషనరేట్ పరిధిలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో బేగంపేట చికోటీ గార్డెన్ తదితర వర్ష ప్రభావిత ప్రాంతాలను మల్కాజిగిరి సీపీ సుమతి, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డిలు కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా వర్షం వల్ల ఏర్పడిన ట్రాఫిక్ అంతరాయాలను,సహాయక చర్యలను వారు దగ్గరుండి సమీక్షించారు.వర్షాకాలం దృష్ట్యా పోలీస్ అధికారులు అత్యంత అప్రమత్తంగా ఉంటూ, ట్రాఫిక్ సజావుగా సాగేలా చూడాలని, పౌర, విపత్తు నిర్వహణ సంస్థలతో నిరంతరం సమన్వయం చేసుకోవాలని సీపీ ఆదేశించారు.అత్యవసర పరిస్థితుల్లో ప్రజలకు అందుబాటులో ఉంటూ సహాయం అందించాలని సూచించారు. అలాగే, విపత్కర పరిస్థితుల్లో సహాయక చర్యల కోసం స్థానికులు సైతం స్వచ్ఛందంగా ముందుకు వచ్చి పోలీసులకు తగిన సహకారం అందించాలని ఆమె కోరారు.ఈ కార్యక్రమంలోట్రాఫిక్ ఏసీపీ శంకర్ రాజు, సీఐ, ఎస్ ఐ లు తదితరులు పాల్గొన్నారు

సామాజిక భాగస్వామ్యంతో కూకట్‌పల్లి జోన్‌లో పలు గార్బేజ్ వల్నరబుల్ పాయింట్ల నిర్మూలన

కూకట్ పల్లి, జూన్ 13, ప్రజా కలం ప్రతినిధి:

సైబరాబాద్ 99 రోజుల ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా కూకట్‌పల్లి జోన్ పరిధిలో గుర్తించిన పలు గార్బేజ్ వల్నరబుల్ పాయింట్లు (జీవీపీస్) ప్రజల భాగస్వామ్యం, సమన్వయం మరియు పారిశుద్ధ్య సిబ్బంది కృషితో విజయవంతంగా నిర్మూలించబడ్డాయి.

ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజల సహకారంతో పాటు పారిశుద్ధ్య సిబ్బంది మరియు రామ్‌కీ సంస్థ సిబ్బంది చురుకుగా పాల్గొని పలు గార్బేజ్ వల్నరబుల్ పాయింట్లను లక్ష్యంగా తీసుకొని శుభ్రపరిచారు. అనంతరం ఆ ప్రదేశాలను పూలతో, రంగవల్లులతో అలంకరించి పరిశుభ్రమైన వాతావరణాన్ని సృష్టించారు.

ఈ సందర్భంగా స్థానిక ప్రజలు గార్బేజ్ వల్నరబుల్ పాయింట్ల నిర్మూలనపై హర్షం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ఈ ప్రాంతాల్లో చెత్త వేయకుండా పరిశుభ్రతను కాపాడేందుకు తమవంతు బాధ్యతగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

కూకట్ పల్లి – డీసీ – ఆంజనేయులు మాట్లాడుతూ పరిశుభ్రమైన పరిసరాల కోసం పౌరుల భాగస్వామ్యం అత్యంత కీలకమని పేర్కొన్నారు. రోడ్లపై చెత్త వేయకుండా, పారిశుద్ధ్య సిబ్బందితో సమన్వయం చేసుకుంటూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత అని సూచించారు.

సమాజం, పారిశుద్ధ్య సిబ్బంది మరియు స్థానిక సంస్థల సమిష్టి కృషితో పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన నగర నిర్మాణం సాధ్యమవుతుందని అధికారులు తెలిపారు.

కేసీఆర్ ఆశీస్సులు తీసుకున్న వంటేరు ప్రతాప్ రెడ్డి

గజ్వేల్ నియోజకవర్గం:13 జూన్ 2026 (ప్రజా కలం ప్రతినిధి)

గజ్వేల్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్,మాజీ తెలంగాణ అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి జన్మదినం సందర్భంగా తెలంగాణ తొలి ముఖ్యమంత్రి,బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ను మర్యాదపూర్వకంగా కలిసి ఆశీర్వాదాలు పొందారు.ఈ సందర్భంగా కేసీఆర్‌ను కలిసిన వంటేరు ప్రతాప్ రెడ్డికి ఆయన జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడంతో పాటు రాజకీయంగా మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షిస్తూ ఆశీస్సులు అందించారు.ఈ భేటీలో వంటేరు ప్రతాప్ రెడ్డి తనయుడు,యువ నాయకుడు వంటేరు విజయవర్ధన్ రెడ్డి కూడా పాల్గొన్నారు.తండ్రితో కలిసి కేసీఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన విజయవర్ధన్ రెడ్డి ఆశీర్వాదాలు పొందారు.ఈ సందర్భంగా వంటేరు ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ,తెలంగాణ రాష్ట్ర సాధనతో పాటు రాష్ట్ర అభివృద్ధికి విశేష కృషి చేసిన కేసీఆర్ ఆశీస్సులు పొందడం తనకు ఎంతో ఆనందంగా ఉందని పేర్కొన్నారు. పార్టీ బలోపేతం కోసం గజ్వేల్ నియోజకవర్గంలో మరింత కృషి చేస్తానని తెలిపారు.ఈ భేటీ బీఆర్ఎస్ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపగా, నాయకులు,కార్యకర్తలు వంటేరు ప్రతాప్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

: టీజీఐఐసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి.

సంగారెడ్డి ప్రతినిధి
జూన్ 13 (ప్రజా కలం):

స్టేట్ బ్యాంక్ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ ఎస్బిఐ, సంగారెడ్డిలో శనివారం తెలంగాణ రాష్ట్ర పరిశ్రమల మౌలిక సదుపాయాల సంస్థ టిజిఐఐసి చైర్‌పర్సన్ నిర్మల జగ్గారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మగ్గం శిక్షణ పూర్తి చేసిన శిక్షణార్థులకు సర్టిఫికెట్లు ప్రదానం చేశారు.ఈ సందర్భంగా సంస్థ డైరెక్టర్ ఎం. రాజేష్ కుమార్ పుష్పగుచ్ఛంతో శ్రీమతి నిర్మల జగ్గారెడ్డి కి ఘన స్వాగతం పలికారు. అనంతరం శిక్షణార్థులందరూ కరతాళధ్వనులతో ఆమెకు హృదయపూర్వక స్వాగతం తెలిపారు.కార్యక్రమంలో భాగంగా బ్యూటీ పార్లర్ శిక్షణ పొందుతున్న 34 మంది శిక్షణార్థినులు రూపొందించిన బ్రైడల్ మేకప్ ప్రదర్శనను నిర్మల జగ్గారెడ్డి తిలకించి ఎంతో ఆనందం వ్యక్తం చేశారు. అమ్మవారి గెటప్, భారతమాత గెటప్‌తో పాటు వివిధ సాంప్రదాయ అలంకరణలతో శిక్షణార్థి నులు చేసిన ప్రదర్శనలు ఆమెను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా డైరెక్టర్ ఎం. రాజేష్ కుమార్ సంస్థ కార్యకలాపాలు, శిక్షణా కార్యక్రమాల గురించి వివరించారు. ఎస్ బిఐ ఆధ్వర్యంలో నడుస్తున్న ఈ సంస్థలో గ్రామీణ యువతకు పూర్తిగా ఉచితంగా నైపుణ్యాభివృద్ధి శిక్షణలు అందిస్తున్నామని, శిక్షణతో పాటు భోజన, వసతి (హాస్టల్) సౌకర్యం కూడా కల్పిస్తున్నామని తెలిపారు. సంస్థలో శిక్షణ పొందిన వారిలో అధిక శాతం మంది స్వయం ఉపాధి లేదా ఉపాధి అవకాశాలు పొందుతూ జీవితంలో స్థిరపడుతున్నారని వివరించారు.

ఈ విషయాలను తెలుసుకున్న నిర్మల జగ్గారెడ్డి సంస్థ సేవలను ప్రశంసిస్తూ, గ్రామీణ యువత అభివృద్ధికి కృషి చేస్తున్న డైరెక్టర్ ఎం. రాజేష్ కుమార్ ని అభినందించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ, నేటి సమాజంలో మహిళలు అన్ని రంగాల్లో అద్భుత విజయాలు సాధిస్తూ ముందుకు సాగుతున్నారని పేర్కొన్నారు. "ఆడపిల్ల అభల కాదు... ఆది పరాశక్తి" అని కొనియాడుతూ, ప్రతి మహిళ స్వయం శక్తితో ఎదిగి ఆర్థికంగా, సామాజికంగా ఉన్నత స్థాయికి చేరుకోవాలని పిలుపునిచ్చారు. ఎక్కడ అన్యాయం జరిగినా ధైర్యంగా ప్రశ్నించాలని, తమ హక్కుల కోసం నిలబడాలని సూచించారు. శిక్షణార్థులు ఇక్కడ నేర్చుకున్న నైపుణ్యాలను మధ్యలో వదిలేయకుండా నిరంతరం సాధన చేస్తూ స్వయం ఉపాధి ద్వారా గౌరవప్రదమైన జీవితం గడపాలని సూచించారు. భారతదేశ తొలి మహిళా ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరా గాంధీ సేవలను స్మరించు కుంటూ, ఆమె నాయకత్వం మహిళలకు స్ఫూర్తిదాయకమని తెలిపారు. మహిళలు తమ ప్రతిభను నమ్ముకొని జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షిస్తూ శిక్షణార్థులను ఉత్సాహపరిచారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ రవీందర్ నాయక్, సంస్థ కో–ఆర్డినేటర్లు శివశంకర్, నర్సింలు, జేఆర్‌పీ లక్ష్మీప్రియ, దుర్గ, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

ఉప సర్పంచ్‌లు, వార్డ్ సభ్యుల హక్కుల పరిరక్షణకు 25న ఇందిరా పార్క్ వద్ద ధర్నా

గజ్వేల్ 13 జూన్ 2026 (ప్రజా కలం ప్రతినిధి)

గ్రామ పంచాయతీల్లో ఉప సర్పంచ్‌లు, వార్డ్ సభ్యుల హక్కులు,గౌరవాన్ని పరిరక్షించాలని డిమాండ్ చేస్తూ గజ్వేల్ నియోజకవర్గంలోని కుకునూరుపల్లి మండల ఉప సర్పంచ్ ఫోరం అధ్యక్షుడు,సభ్యులు కీలక సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యుడు,సిద్దిపేట జిల్లా కో–కన్వీనర్ డి. ప్రవీణ్ గౌడ్ హాజరయ్యారు.

ఉప సర్పంచ్‌లు,వార్డ్ సభ్యుల సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 25న సికింద్రాబాద్‌లోని ఇందిరా పార్క్ చౌరస్తా వద్ద భారీ నిరసన, ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఫోరం ప్రతినిధులు ప్రకటించారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రజాప్రతినిధుల మద్దతు కూడగట్టే ప్రయత్నాలు కొనసాగుతున్నాయని తెలిపారు. ఉప సర్పంచ్‌లు,వార్డ్ సభ్యుల ఆత్మగౌరవాన్ని పరిరక్షించాలని కోరుతూ 'చలో ఇందిరా పార్క్' కార్యక్రమానికి పిలుపునిచ్చారు.గ్రామ పంచాయతీల్లో ప్రస్తుతం అమలులో ఉన్న చెక్ పవర్‌ను రద్దు చేయకుండా యథావిధిగా కొనసాగించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే ఉప సర్పంచ్‌లు, వార్డ్ సభ్యులకు గౌరవ వేతనం కల్పించడంతో పాటు గ్రామాల్లో చేపడుతున్న అభివృద్ధి పనుల్లో వారికి తగిన ప్రాధాన్యం ఇచ్చి భాగస్వామ్యం కల్పించాలని కోరారు.ఈ సందర్భంగా మండల ఉప సర్పంచ్ ఫోరం అధ్యక్షుడు చింతల నాగరాజు మాట్లాడుతూ, ఉప సర్పంచ్‌లు, వార్డ్ సభ్యుల హక్కులు,గౌరవాన్ని కాపాడాలని ప్రభుత్వాన్ని కోరుతున్నామని తెలిపారు.చెక్ పవర్‌ను యథావిధిగా కొనసాగించడంతో పాటు గౌరవ వేతనం కల్పించాలని డిమాండ్ చేశారు. గ్రామాభివృద్ధి కార్యక్రమాల్లో తమకు భాగస్వామ్యం కల్పించాలని కోరుతూ, ఈ నెల 25న ఇందిరా పార్క్ వద్ద నిర్వహించనున్న ధర్నాకు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

ఈ సమావేశంలో ఉపాధ్యక్షులు రిప్పల మహేష్ (ముద్దాపూర్), కన్నెమైన రాజు (బొబ్బాయిపల్లి), బుర్రి కరుణాకర్ (సీపీటీ వెంకటాపూర్), ప్రధాన కార్యదర్శి యెల్లు శ్రీనివాస్ రెడ్డి (లాకూడారం), కార్యదర్శులు దొంతి సత్తయ్య (కుకునూరుపల్లి), దుచ్చేట నవీన్ (రాయవరం),శౌరిపల్లి లింగం (మత్పల్లి), ప్రచార కార్యదర్శి మాసపాక జాని (యెల్లాయిగూడెం), సలహాదారు లగిశెట్టి రవీందర్ (మంగోల్), కార్యవర్గ సభ్యులు ఈనెల నవీన్ (తిప్పారం), రెడ్డిమైన కనుకయ్య (రామచంద్రాపూర్), దున్నపోతుల సమ్మయ్య (కోనాయిపల్లి), బైరి మల్లేశం (చిన్నకిష్టాపూర్) తదితరులు పాల్గొన్నారు.

ఆలయ ప్రాంగణంలో భక్తి.. సేవా సందడి

- ఆలయంలో సేవా కార్యక్రమం..

-పృథ్వీరాజ్‌కు అభినందనలు..

పటాన్‌చెరు, జూన్ 13 (ప్రజా కలం) ప్రతినిధి

ఆధ్యాత్మిక సేవతో పాటు సామాజిక బాధ్యతలను సమన్వయం చేస్తూ ప్రజల మధ్య ప్రత్యేక గుర్తింపు పొందుతున్న మాద్రి పృథ్వీరాజ్ పటాన్‌చెరు పట్టణంలోని శాంతినగర్ హనుమాన్ దేవాలయంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తుల ప్రశంసలు అందుకున్నారు. దేవాలయ ప్రాంగణంలో జరిగిన ఈ కార్యక్రమం భక్తి, సేవాభావం, సామాజిక చైతన్యానికి ప్రతీకగా నిలిచింది..ఈ సందర్భంగా హనుమాన్ స్వామిని దర్శించుకున్న మాద్రి పృథ్వీరాజ్ ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వాదాలు పొందారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు స్వయంగా భోజనాలు వడ్డించారు. చిన్నా పెద్దా అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరిస్తూ వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఆయన సేవా దృక్పథం పట్ల భక్తులు, స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

సమాజంలో సేవా కార్యక్రమాలు మరింత విస్తరించాలని, ఆధ్యాత్మిక కేంద్రాలు ప్రజల్లో ఐక్యత, సత్సంకల్పాలను పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని ఈ సందర్భంగా పలువురు అభిప్రాయపడ్డారు. దేవాలయంలో జరిగిన అన్నదాన కార్యక్రమం భక్తుల విశేష స్పందనతో విజయవంతంగా కొనసాగింది..మాద్రి పృథ్వీరాజ్ నిరంతరం ప్రజలకు.అందుబాటులో ఉంటూ సేవా కార్యక్రమాల్లో ముందుండడం అభినందనీయమని స్థానికులు పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బాయికాడి విజయ్, జేఏసీ చైర్మన్ వంగరి అశోక్, ఎల్లారెడ్డి, ప్రవీణ్, సంతోష్, శ్రావణ్, చంద్రశేఖర్‌తో పాటు శాంతినగర్ కాలనీ వాసులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..

ఘనంగా ఎఫ్ డి సి మాజీ చైర్మన్ ప్రతాప్ రెడ్డి జన్మదిన వేడుకులు

2 వ వార్డ్ కౌన్సిలర్ గోలి మమత సంతోష్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

రక్తదాన శిబిరంలో పెద్ద ఎత్తున పాల్గొన్నారు బి ఆర్ ఎస్ శ్రేణులు

గజ్వేల్:13 జూన్ 2026 (ప్రజా కలం ప్రతినిధి)

సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజక వర్గం బి ఆర్ ఎస్ పార్టీ ఇంచార్జి ప్రతాప్ రెడ్డి జన్మదినం సందర్భంగా గజ్వేల్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రక్త దాన శిబిరం,ఏర్పాటు చేసి ప్రతాప్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా రెండవ వార్డ్ కౌన్సిలర్ గోలి

మమత సంతోష్ ఆధ్వర్యంలో స్థానిక ఇందిరా పార్క్ చౌరస్తా వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్ పర్సన్ చందన రవీందర్,మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మదాసు శ్రీనివాస్,మాట్లాడుతూ ప్రజా నాయకుడు ప్రతాప్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపి ఇలాంటి పుట్టిన రోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ పద్మాబాయి నర్సింగ రావు,బి ఆర్ ఎస్ కౌన్సిలర్స్,నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

అధికారం కోసం... దిగజారుతున్న ప్రధాని మోడీ

-రాజ్యాంగ వ్యవస్థల్ని నిర్వీర్యం చేస్తున్న బిజెపి

-ఓటు చోరీతో పాటు సీటు చోరికి వెనకాడని భాజపా

-డిసిసి జిల్లా అధ్యక్షులు తూశీకుంట ఆంక్షారెడ్డి

గజ్వేల్:13 జూన్ 2026 (ప్రజా కలం ప్రతినిధి)

కేంద్రంలోని బిజెపి సర్కార్ రాజ్యాంగ వ్యవస్థలను నిర్వీర్యం చేయడమే కాకుండా సీటు చోరీకి కూడా దిగజారినట్లు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తూశీకుంట అంక్షారెడ్డి, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూశీకుంట నర్సారెడ్డి విమర్శించారు.శనివారం గజ్వేల్ లో ప్రధాని నరేంద్ర మోడీ దిష్టిబొమ్మను దగ్ధం చేసిన సందర్భంగా వారు మాట్లాడారు.దేశంలో ఇంతకాలం ఓటు చోరీకి పాల్పడిన భాజపా ఇప్పుడు అధికారం కోసం సీటు చోరీకి కూడా వెనకాడడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.దేశంలో కాంగ్రెస్ పార్టీని నిర్వీర్యం చేసే క్రమంలో ఆగ్రనేతలపై అక్రమ కేసులు నమోదు చేయిస్తుండగా, చివరకు గాంధేయవాది మీనాక్షి నటరాజన్ కు రాజ్యసభ సభ్యత్వశీ దక్కకుండా కుట్రలు చేసినట్లు ఎద్దేవా చేశారు.ఎలాంటి కేసులు లేనప్పటికీ బిజెపి నేతల ఫిర్యాదుతో నామినేషన్ పత్రాలను తిరస్కరించడం సిగ్గుచేటని నిలదీశారు.అవినీతి,అక్రమాలకు పాల్పడుతూ దేశాన్ని

అప్పులపాలు చేసిన ప్రధాని నరేంద్ర మోడీకి ప్రజలు తగిన బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నట్లు స్పష్టం చేశారు.బిజెపి మినహా ఇతర పార్టీల ఉనికి లేకుండా చేస్తున్న ప్రధాని నరేంద్ర మోడీకి భవిష్యత్తులో అదే గతి తప్పదని హెచ్చరించారు. ప్రజలను తప్పుదోవ పట్టిస్తూ కుల మతాలు,ప్రాంతాల మధ్య చిచ్చు పెడుతున్న బిజెపి అసలు నైజాన్ని గమనించాలని సూచించారు.కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో అభివృద్ధికి అడ్డు తగులుతున్న బిజేపి నేతలను ప్రజలు నిలదీయాలని కోరారు.రాష్ట్రంలో ధాన్యం కొనుగోలు చేయకపోవడం, సాగుకు సరిపడా ఎరువులు సరఫరా చేయకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతుండగా,సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక కృషితో రైతులను ఆదుకుంటున్నట్లు వివరించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్లు నరేందర్ రెడ్డి, విజయ మోహన్,వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్,పిసిసి కార్యదర్శి నాయిని యాదగిరి,జిల్లా మైనార్టీ సెల్ మాజీ అధ్యక్షులు సమీర్,పట్టణ కాంగ్రెస్ అధ్యక్ష, కార్యదర్శులు మొనగారి రాజు, రాములు గౌడ్,మాజీ డిసిసి ఉపాధ్యక్షులు గుంటూకు శ్రీనివాస్, మండల పార్టీ అధ్యక్షులు సుఖేందర్ రెడ్డి,కనకయ్య,నేతలు రమేష్ గౌడ్, గాడిపల్లి శ్రీనివాస్,డాక్టర్ వహీద్, యూత్ కాంగ్రేస్ నియోజకవర్గ అధ్యక్షులు అజర్ తదితరులు పాల్గొన్నారు.

అండర్ 17,14 విభాగంలో ప్రతిభ కనబరిచిన సెయింట్ జోసెఫ్ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు..

హైద్రాబాద్ జూన్ 13(ప్రజాకలం న్యూస్)

ఖైరతాబాద్ లోని నాసర్ గర్ల్స్ స్కూల్‌లో జరిగిన ఏపీ,తెలంగాణ సి జోనల్ సిఐఎస్ సిఈ కరాటే ఛాంపియన్‌షిప్ లో సెయింట్ జోసెఫ్ పబ్లిక్ స్కూల్ కింగ్ కోటి విద్యార్థులు అండర్ 17,14 బాలురు,బాలికల విభాగంలో 14 మంది పాల్గొనగా 5 బంగారు పతకాలు,4 రజిత పథకాలు,3 కాంస్య పథకాలు సాధించి

ఏబీఎన్ తెలంగాణ రీజినల్ స్థాయి పోటీలకు 5 మంది ఎంపిక అయ్యారు. ఈ కార్యక్రమంలో సెయింట్ జోసెఫ్ పబ్లిక్ స్కూల్ గౌర్నింగ్ కౌన్సిల్ యు.రాజారెడ్డి, ప్రిన్సిపల్ రిబేక, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ వై.వి.రెడ్డి జివిఆర్ కరాటే అకాడమీ డైరెక్టర్ డాక్టర్ జిఎస్. గోపాల్ రెడ్డి,ఫిజికల్ ఎడ్యుకేషన్ హెచ్. ఓ.డి.ఆంటోనీరెడ్డి, ఫిజికల్ ట్రైనర్ సుధీర్,కరాటే కోచ్ లు కరీం,అమృతా రెడ్డిలు విజయోత్సవంలో పాల్గొన్నారు.బాలికలలో యశస్వి ఝువార్,దుహిత ఝువార్, దీపికావర్మ బంగారు పతకాలు సాధించారు. బాలుర విభాగంలో ప్రసన్న వారిష్, ఎం.ఆకాష్ చౌహాన్, కాంస్య పతకం, నౌమాన్ హమీద్, కాంస్య పతకం, హెచ్ హరూన్ కాంస్య పతకం, కబీర్ సింగ్ బంగారు పతకం,కె స్వేజన్ రజితం,మీర్జా ఇర్షాద్ బేగ్ రజతం,బండారి గౌరిక్ రజితం, సయ్యద్ ఫవాజ్ జియావుద్దీన్ – రజిత పతకాలు సాధించిన వారిలో ఉన్నారు.

పోచంపల్లి అభివృద్ధికి పోరాడుదాం - ఎమ్మెల్యే కుంభం

ఎమ్మెల్యే కుంభం ని కలిసిన నూతన పట్టణ, మండల అధ్యక్షులు భారత లవ కుమార్, ఉప్పునూతల వెంకటేష్ యాదవ్



భూదాన్ పోచంపల్లి జూన్ 13 (ప్రజా కలం)

పోచంపల్లి మున్సిపల్ పట్టణ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా భారత లవకుమార్, ఉప్పునూతల వెంకటేష్ యాదవ్ యాదవ్ ని నియమించినందుకు మున్సిపల్ చైర్మన్ తడక వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో శనివారం ఉదయం భువనగిరి శాసనసభ్యులు కుంభ అనిల్ కుమార్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా ఆయన నివాసంలో కలిశారు. అనంతరం మాట్లాడుతూ పోచంపల్లి పలు అభివృద్ధి విషయాలపై చర్చించారు.

పోచంపల్లి మున్సిపల్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా నియమించినందుకు పార్టీ అభివృద్ధి కొరకు పార్టీ పటిష్టత కొరకు పార్టీలో పనిచేసిన ప్రతి ఒక్కరికి న్యాయం చేసే విధంగా పనిచేస్తానని తెలియజేయడమైనది,ఈ కార్యక్రమంలో జిల్లా ఉపా అధ్యక్షులు కళ్లెం రాఘవ రెడ్డి, కాంగ్రెస్ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు మర్రి నరసింహారెడ్డి , బ్లాక్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు కొట్టం కరుణాకర్ రెడ్డి, నాయకులు దారెడ్డి వేణుగోపాల్ రెడ్డి ,గోరంటి శ్రీనివాస్ రెడ్డి, జూలూరు గ్రామ సర్పంచ్ కాసుల అంజయ్య, మున్సిపల్ కౌన్సిలర్ సూరపెల్లి రాధిక రమేష్, రావుల జంగయ్య, దేవరాయ కుమార్, జినకల లావణ్య యాదగిరి, పట్టణ నాయకులు సయ్యద్ అజాస్,తాటి నరసింహ,కొంగర వెంకటేశం,జినుకల జయ సూర్య, గంజి నరేందర్, గుండ్ల వేణు గౌడ్,రాజు, పోచయ్య, శ్రీకాంత్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో 7 గురు బంగ్లాదేశ్ జాతీయులు అరెస్ట్

ప్రజాకలం/కుత్బుల్లాపూర్ (ప్రతినిధి) 7 గురు బంగ్లాదేశ్ జాతీయులు అరెస్టు జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం అరెస్ట్ చేశారు. పోలీసుల కథనం ప్రకారం నిఘా వర్గాల సమాచారం ఆధారంగా, జీడిమెట్ల పోలీస్ స్టేషన్ సిబ్బంది, గాజులరామారం--జీడిమెట్ల ప్రాంతంలోని హెచ్ఏఎల్ కాలనీ ఏరియాలో ఉన్న ఒక అద్దె ఇంట్లో కొంతమంది బంగ్లాదేశ్ జాతీయులు అక్రమంగా నివసిస్తున్నట్లు గుర్తించారు. ఈసమాచారంపై చర్య తీసుకుంటూ, జీడిమెట్ల పీఎస్ ఎస్‌హెచ్‌ఓ తన బృందంతో కలిసి ఆ ప్రదేశంలో సోదాలు నిర్వహించారు. ఏడుగురు (07) బంగ్లాదేశ్ జాతీయులను అదుపులోకి తీసుకున్నారు. అదుపులోకి తీసుకున్న వ్యక్తులలో ఎవరి వద్దా భారతదేశంలో ఉండేందుకు అనుమతించే చెల్లుబాటు

అయ్యే పాస్‌పోర్టులు, వీసాలు లేదా ఇతర ప్రయాణ పత్రాలు లేవని తేలింది. ప్రాథమిక దర్యాప్తులో వారు భారతదేశంలోకి అక్రమంగా ప్రవేశించి దేశంలోని వివిధ ప్రాంతాల్లో చట్టవిరుద్ధంగా నివసిస్తున్నట్లు వెల్లడైంది. దీంతో ఏడుగురిని అదుపులోకి తీసుకున్నారు. కుత్బుల్లాపూర్ జోన్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ (డీసీపీ) ఎన్. కోటిరెడ్డి, ఐపీఎస్ ఆదేశాల మేరకు, వారిపై తగిన నిర్బంధ మరియు కదలికల నియంత్రణ ఉత్తర్వులను పొందారు. అదుపులోకి తీసుకున్న వ్యక్తులను మెదక్ జిల్లా జోగిపేటలోని డిపోర్టేషన్ సెంటర్‌కు తరలించారు. నిర్దేశించిన చట్టపరమైన విధానం ప్రకారం వారి బహిష్కరణ ప్రక్రియను ప్రారంభించారు. సంబంధిత అధికారులచే అవసరమైన లాంఛనాలు ధృవీకరణ పూర్తయిన తర్వాత, వారిని బంగ్లాదేశ్‌కు బహిష్కరించి, వారి స్వస్థలాలకు తిరిగి పంపిస్తారు. ఈఆపరేషన్ లో భాగంగా ఎస్ఓటి కూకట్పల్లి జోన్ సిబ్బంది, జీడిమెట్ల సిఐ గడ్డం మల్లేష్, పాల్గొన్నారు.

కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్ సభ విజయవంతం: బానుక నర్మద కృతజ్ఞతలు

కంటోన్మెంట్: జూన్ 13: ప్రజాకలం ప్రతినిధి

సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గ పరిధిలో కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ పర్యటన సందర్భంగా నిర్వహించిన మేధావుల సభ ఘన విజయం సాధించడం వట్ల సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు నామినేటెడ్ సభ్యురాలు బానుక నర్మద మల్లిఖార్జున్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన మేధావులు, భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా మోర్చా, యువ మోర్చా సభ్యులు, పార్టీ ప్రతినిధులు,పెద్ద ఎత్తున హాజరైన ప్రజలందరికీ ఆమె ధన్యవాదాలు తెలియజేశారు.సభకు ప్రజల నుంచి లభించిన అపూర్వ స్పందన, ఆదరణ ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంపై ప్రజలకున్న నమ్మకానికి నిదర్శనమని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి ప్రత్యక్షంగా, పరోక్షంగా సహకరించిన ప్రతి ఒక్కరికీ ఆమె కృతజ్ఞతలు తెలిపారు..

ఆర్జీకే సమస్యలపై ఎమ్మెల్యే వివేకానంద, మాజీ కార్పొరేటర్ జగన్ పర్యటన

త్రాగునీరు, డ్రైనేజీ, చిరు వ్యాపారుల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశం.

ప్రజాకలం/జగద్గిరిగుట్ట (ప్రతినిధి):

జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని రాజీవ్ గృహకల్ప (ఆర్జీకే) సదాయంలో నెలకొన్న పలు సమస్యలపై స్థానిక ఎమ్మెల్యే కేపీ వివేకానంద, స్థానిక మాజీ కార్పొరేటర్ కొలుకుల జగన్ శనివారం కాలనీలో పర్యటించారు. కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ధర్మారపు అంజయ్య, ప్రధాన కార్యదర్శి భూపతి రెడ్డి, కాలనీ నాయకులు, స్థానిక ప్రజలతో కలిసి సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించి అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా కాలనీ వాసులు ప్రధానంగా త్రాగునీటి సరఫరాలో ఎదురవుతున్న ఇబ్బందులు, డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేకపోవడం వల్ల ఏర్పడుతున్న సమస్యలు, అలాగే జీవనోపాధి కోసం ఏర్పాటు చేసుకున్న చిరు వ్యాపారుల షాపుల తొలగింపు, సంక్షేమ సంఘం భవన నిర్మాణం,రోడ్లు తదితర అంశాలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. ప్రజల నుంచి వివరాలు తెలుసుకున్న ఎమ్మెల్యే, మాజీ కార్పొరేటర్ సంబంధిత అధికారులతో కలిసి కాలనీలో పర్యటించి సమస్యాత్మక ప్రాంతాలను పరిశీలించారు. అనంతరం ఎమ్మెల్యే కేపీ వివేకానంద మాట్లాడుతూ ప్రజలకు మౌలిక వసతుల విషయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. త్రాగునీటి కొరత, డ్రైనేజీ సమస్యలను అత్యవసరంగా పరిష్కరించి కాలనీ ప్రజలకు ఉపశమనం కల్పించాలని అధికారులను ఆదేశించారు. ప్రజల సంక్షేమం విషయంలో నిర్లక్ష్యం సహించబోమని స్పష్టం చేశారు.చిరు వ్యాపారుల సమస్యపై స్పందించిన ఎమ్మెల్యే, ఉపాధి కోసం చిన్న చిన్న షాపులు నిర్వహిస్తున్న వ్యాపారులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా వారి జీవనోపాధి దెబ్బతినకుండా పరిష్కారం చూపాలని కోరారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ త్రాగునీరు, డ్రైనేజీ సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపడతామని, అలాగే చిరు వ్యాపారుల సమస్యను సానుకూలంగా పరిశీలించి వారికి ఇబ్బందులు కలగకుండా చూడటానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, మహిళలు, చిరు వ్యాపారులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

జూన్ 17. 18 తేదీలలో జరగనున్న 18వ సాధారణ మండలి సమావేశం

ప్రజా కలం ప్రతినిధి హైదరాబాద్ జూన్ 13 లైఫ్ ఇన్సూరెన్స్ ఏజెంట్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (LIAFI-1964) తన జనరల్ కౌన్సిల్ సమావేశం 2026 జూన్ 17, 18 తేదీలలో హైదరాబాద్‌లోని నాగోల్‌లో గల శుభం కన్వెన్షన్ సెంటర్‌లో జరుగుతుందని ప్రకటించింది. ఈ సమావేశంలో జీవిత బీమా ఏజెంట్లు పాలసీదారులకు సంబంధించిన కీలక సమస్యలపై చర్చించడానికి దేశవ్యాప్తంగా 3000 మందికి పైగా జనరల్ కౌన్సిల్ సభ్యులు, జాతీయ కార్యవర్గ సభ్యులు, రాష్ట్ర నాయకులు ప్రతినిధులు పాల్గొంటారు. వేగంగా అభివృద్ధి చెందుతున్న భీమా రంగం, భీమా ఏజెంట్లు ఎదుర్కొంటున్న సవాళ్ల నేపథ్యంలో ఈ రెండు రోజుల సమావేశానికి ప్రత్యేక ప్రాముఖ్యత ఉందని లియాఫీ 1964 నాయకత్వం మీడియాతో మాట్లాడుతూ పేర్కొంది. ఈ మండలి భీమా పరిశ్రమలోని ప్రస్తుత పరిణామాలను సమీక్షించి, సంస్థాగత విషయాలపై చర్చించి, ఏజెన్సీ బలాన్ని పటిష్టం చేయడానికి పాలసీదారుల ప్రయోజనాలను పరిరక్షించడానికి వ్యూహాలను రూపొందిస్తుంది. ఈ సమావేశంలో ఏజెంట్ల సంక్షేమం, వృత్తిపరమైన అభివృద్ధి, భీమా సేవల్లో డిజిటల్ పరివర్తన, వినియోగదారుల సేవా ప్రమాణాల పెంపు, దేశవ్యాప్తంగా భీమా విస్తరణకు సంబంధించిన చర్యలపై కూడా చర్చిస్తారు. లీ యు ఆపి 1964 యొక్క సీనియర్ నాయకులు సంస్థాగత కార్యకలాపాలు, సభ్యత్వ వృద్ధి, ఏజెంట్లు, పాలసీదారులను ప్రభావితం చేసే విషయాలపై అధికారులకు చేస్తున్న విజ్ఞప్తులపై నివేదికలను సమర్పిస్తారు. ఫెడరేషన్ యొక్క భవిష్యత్ కార్యాచరణ కోసం ఈ సమావేశంలో ముఖ్యమైన తీర్మానాలను ఆమోదించే అవకాశం ఉంది. జీవిత బీమా ఏజెంట్ల ప్రయోజనాలను పరిరక్షించడానికి, నైతిక బీమా పద్ధతులను ప్రోత్సహించడానికి మరియు భారతదేశంలో బీమా రంగం వృద్ధికి దోహదపడటానికి కట్టుబడి ఉంది. సాధారణ మండలి సమావేశం ముగిసిన తర్వాత, దానిలోని చర్చలు మరియు తీర్మానాలపై సవివరమైన సమాచారాన్ని మీడియాకు అందజేయడం జరుగుతుంది. 13 జూన్ 2026న శుభం ఫంక్షన్ హాల్‌లో జరిగిన పత్రికా సమావేశంలో ఇండియా లెవెల్ డివిజన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

వైఎస్ చేసిన అభివృద్ధిని మరిచి మాట్లాడితే చరిత్ర క్షమించదు

-అమావాస్య, పున్నమికి వచ్చే వారు అభివృద్ధిపై పాఠాలు చెబుతున్నారు.
-బీఆర్ఎస్ సభలో అసత్య ప్రచారం జరిగింది.
-వేములవాడ, సిరిసిల్లలో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం.

–రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

వేములవాడ, జూన్ 13 (ప్రజా కలం ప్రతినిధి): బీఆర్ఎస్ నిర్వహించిన 'ఎస్ఐఆర్' సభలో చేసిన వ్యాఖ్యలు పూర్తిగా అసత్యాలతో నిండి ఉన్నాయని, ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నమేనని రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ విమర్శించారు. శనివారం వేములవాడలో నిర్వహించిన మీడియా సమావేశంలో మాజీ మంత్రి కేటీఆర్, బీఆర్ఎస్ నాయకుడు జీవన్ రెడ్డిపై ఆయన తీవ్రస్థాయిలో మండిపడ్డారు. జీవన్ రెడ్డి చేసిన వ్యాఖ్యలకు దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఆత్మ ఘోషిస్తుందని ఆయన అన్నారు. అమావాస్య, పున్నమికి మాత్రమే వేములవాడకు వచ్చే వారు కూడా అభివృద్ధిపై మాట్లాడుతున్నారని వ్యాఖ్యానించారు. 'ఎస్ఐఆర్' పేరిట నిర్వహించిన సభను బీఆర్ఎస్ నాయకులు అబద్ధాల ప్రచార వేదికగా మార్చారని ఆరోపించారు.కేటీఆర్, బీఆర్ఎస్ నాయకత్వం గతంలోనూ అసత్య ప్రచారంతోనే రాజకీయాలు నడిపిందని, ప్రజలు వాటిని గుర్తించే 2023 ఎన్నికల్లో అధికారానికి దూరం చేశారని పేర్కొన్నారు. .కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో చిత్తశుద్ధితో ముందుకు సాగుతోందని ఆది శ్రీనివాస్ స్పష్టం చేశారు.గత పదేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని భారీ అప్పుల ఊబిలోకి నెట్టిందని ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలు ఎక్కడా ఆగకుండా కొనసాగుతున్నాయని చెప్పారు.కాంగ్రెస్ పాలనలోనే శ్రీశైలం, నాగార్జునసాగర్, ఎస్ఆర్ఎస్పీ, జూరాల, ఎల్లంపల్లి వంటి కీలక ప్రాజెక్టులు నిర్మించబడ్డాయని గుర్తు చేశారు. వరద కాలువ నిర్మాణాన్ని కేసీఆర్ ఆలోచనగా చెప్పడం చరిత్రను వక్రీకరించడమేనని ఆది శ్రీనివాస్ అన్నారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి చొరవతోనే ఆ కాలువ నిర్మాణం జరిగిందని, 2012లో ఎస్ఆర్ఎస్పీ ద్వారా ఆ కాలువలో నీటిని విడుదల చేసిన విషయాన్ని గుర్తు చేశారు. అలాగే ఎల్లంపల్లి ప్రాజెక్టు నుంచి వేములవాడ ప్రాంతానికి నీటిని అందించే కాలువల కోసం 2005లో వైఎస్ ప్రభుత్వం రూ.1,737 కోట్లు మంజూరు చేసిందని తెలిపారు.వేములవాడ అభివృద్ధిపై బీఆర్ఎస్ చేస్తున్న విమర్శలు పూర్తిగా నిరాధారమని ఆది శ్రీనివాస్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాజన్న ఆలయ అభివృద్ధి, పట్టణ రహదారుల విస్తరణ, వంతెనల నిర్మాణం, కాళికోట సూరమ్మ ప్రాజెక్టు పనులు వేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. ఇవన్నీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక

చొరవతో జరుగుతున్నాయని స్పష్టం చేశారు.కాంగ్రెస్ పార్టీ జీవన్ రెడ్డికి అన్ని విధాలుగా అవకాశాలు కల్పించిందని, అలాంటి పార్టీపై ఇప్పుడు విమర్శలు చేయడం సరైన రాజకీయ సంస్కృతి కాదన్నారు. కాంగ్రెస్ ఒక వ్యక్తి ఆధారిత పార్టీ కాదని, సిద్ధాంతాలు, కార్యకర్తల బలంతో ముందుకు సాగే జాతీయ పార్టీ అని పేర్కొన్నారు.బీఆర్ఎస్ సభలో జరిగిన అసత్య ప్రచారాన్ని ప్రజలు నమ్మవద్దని విజ్ఞప్తి చేస్తున్నట్లు ఆది శ్రీనివాస్ తెలిపారు, ప్రజలకు వాస్తవాలను తెలియజేయడానికే ఈ మీడియా సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన, సంక్షేమం, అభివృద్ధి లక్ష్యాలతో ముందుకు సాగుతోందని చెప్పారు. రాబోయే ఎన్నికల్లో వేములవాడ, సిరిసిల్ల నియోజకవర్గాల్లో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చూసి ప్రజలు కాంగ్రెస్ వైపు ఆకర్షితులవుతున్నారని పేర్కొన్నారు.

మెదడు, వెన్నుపాము వ్యాధుల చికిత్సలో ఆధునిక వైద్యం కీలకం

: డా. మహేష్ కుమార్ వైదు

సిద్ధిపేట, 13 జూన్, (ప్రజాకలం) :

మెదడు, వెన్నుపాము మరియు నరాల సంబంధిత వ్యాధులపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు మెడికవర్ హాస్పిటల్స్, హైటెక్ సిటీకి చెందిన సీనియర్ కన్సల్టెంట్ బ్రెయిన్ ఉ స్పైన్ సర్జన్ డా. మహేష్ కుమార్ వైదు శుక్రవారం సిద్ధిపేటలోని విశ్వ హాస్పిటల్‌లో ప్రత్యేక కన్సల్టేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మూర్ఛ (ఎపిలెప్సీ), పక్షవాతం (స్ట్రోక్), మైగ్రేన్, మతిమరుపు, వెన్నునొప్పి, కాళ్లు--చేతుల్లో తిమ్మిర్లు, నరాల బలహీనత,



మెదడు మరియు వెన్నుపాము సంబంధిత వ్యాధుల లక్షణాలు, కారణాలు, చికిత్సా విధానాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. నరాల సంబంధిత సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా ప్రారంభ దశలోనే వైద్యులను సంప్రదిస్తే మెరుగైన ఫలితాలు సాధించవచ్చని తెలిపారు.

ప్రత్యేక కన్సల్టేషన్ కార్యక్రమంలో పాల్గొన్న రోగులను పరిశీలించి, వారి ఆరోగ్య పరిస్థితికి అనుగుణంగా చికిత్సా సూచనలు అందించారు. ఆధునిక వైద్య సాంకేతికతతో అనేక నరాల వ్యాధులకు సమర్థవంతమైన చికిత్సలు అందుబాటులో ఉన్నాయని, పక్షవాతం వంటి అత్యవసర పరిస్థితుల్లో సమయానికి చికిత్స పొందడం ఎంతో కీలకమని ఆయన పేర్కొన్నారు.

ఖమ్మం ఘటనలో నిందితుడిని కఠినంగా శిక్షించాలి

:టీఆర్ఎస్ డిమాండ్

బాధితురాలిని పరమర్శించిన కల్వకుంట్ల కవిత

హైదరాబాద్:జూన్ 13: ప్రజాకలం ప్రతినిధి

ఖమ్మంలో 12 ఏళ్ల మైనర్ బాలికపై జరిగిన అత్యాచారయత్నం ఉదంతంలో నిందితుడిని ఉరితీయాలని తెలంగాణ రక్షణ సేన చీఫ్, టీఆర్ఎస్ అధ్యక్షురాలు కల్వకుంట్ల

కవిత డిమాండ్ చేశారు. నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితురాలిని శనివారం ఆమె పరామర్శించారు.బాలిక ఆరోగ్య పరిస్థితిని, అందుతున్న వైద్య సేవలను వైద్యులను అడిగి తెలుసుకున్న ఆమె, బాధితురాలి తల్లిదండ్రులను ఓదార్చి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ.. నిందితుడి దాడి కారణంగా బిల్డింగ్ పైనుంచి పడిపోయిన బాలిక, జీవితాంతం నడవలేని స్థితికి చేరుకోవడం అత్యంత బాధాకరమన్నారు.నిందితుడిపై కఠిన చట్టాలను ప్రయోగించి, ఫాస్ట్‌ట్రాక్ కోర్టు ద్వారా త్వరితగతిన శిక్ష పడేలా ప్రభుత్వం ప్రత్యేక న్యాయవాదులను ఏర్పాటు చేయాలని కోరారు.శిక్షలు ఆలస్యమైతే నేరగాళ్లలో భయం పోతుందని ఆందోళన వ్యక్తం చేశారు.ఈ కేసును వెనక్కి తీసుకోవా లంటూ ప్రభుత్వ పెద్దలే బాధితురాలి కుటుంబంపై ఒత్తిడి తీసుకురావడం అమానుషమని, ఎలాంటి రాజకీయ జోక్యం లేకుండా బాధితురాలికి న్యాయం చేయాలని ఆమె డిమాండ్ చేశారు.నిరుపేద కూలీలైన బాధితురాలి తల్లిదండ్రులకు ప్రభుత్వం తక్షణమే అండగా నిలవాలన్నారు. బాధిత కుటుంబానికి డబుల్ బెడ్‌రూమ్ ఇల్లు కేటాయించడంతో పాటు, బాలిక పోషణార్థం ప్రతి నెల 50 వేల రూపాయల చొప్పున పెన్షన్ అందించి మానవీయ కోణంలో ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్రంలో మహిళలు, మైనర్ బాలికలపై రోజూ దారుణాలు జరుగుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. హోంమంత్రి బాధ్యతలు కూడా నిర్వహిస్తున్న ముఖ్యమంత్రి ఇప్పటికైనా స్పందించి, శాంతిభద్రతలపై ప్రత్యేక సమీక్ష నిర్వహించి ఆడబిడ్డల రక్షణకు తగిన భరోసా కల్పించాలని కవిత డిమాండ్ చేశారు.

SIRపై అప్రమత్తంగా ఉండాలి..

కాంగ్రెస్ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి - బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్.

-వేములవాడ కార్యకర్తల సమ్మేళనంలో బీఆర్ఎస్ శ్రేణులకు దిశానిర్దేశం.

-ప్రతి బూత్ కార్యకర్త ఓటరు జాబితాల పరిశీలనలో భాగస్వామి కావాలని పిలుపు.

-తెలంగాణలో బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం.

వేములవాడ, జూన్ 13 (ప్రజా కలం ప్రతినిధి) : వేములవాడ నియోజకవర్గ బీఆర్ఎస్ కార్యకర్తల సమ్మేళనం శనివారం ఉత్సాహభరితంగా జరిగింది. ఈ సమావేశానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, పార్టీ ప్రధాన కార్యదర్శి జీవన్ రెడ్డి, వేములవాడ నియోజకవర్గ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు, సభ్యత్వ నమోదు ఇన్‌చార్జి ప్రవీణ్, మాజీ మంత్రి తుల ఉమా తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఆనాడు కేసీఆర్ ఒంటరిగా ఉద్యమాన్ని ప్రారంభించి, అన్ని వర్గాలను ఏకం చేసి ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించారని గుర్తుచేశారు. రాష్ట్ర ప్రజల ఆకాంక్షలను నెరవేర్చిన బీఆర్ఎస్‌ను మళ్లీ అధికారంలోకి తీసుకురావాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉందన్నారు. ఇటీవల జరుగుతున్న SIR (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) ప్రక్రియపై పార్టీ శ్రేణులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. భారతదేశంలో గతంలోనూ అనేకసార్లు SIR నిర్వహించారని, ఈసారి కూడా ఓటరు జాబితాల పరిశీలన ప్రక్రియలో బూత్ స్థాయి కార్యకర్తలు చురుకుగా పాల్గొనాలని కోరారు. 2002, 2025 ఓటరు జాబితాలను పరిశీలించి కుటుంబాల వారీగా మ్యాపింగ్ నిర్వహిస్తారని, జూన్ 25 నుంచి జూలై 25 వరకు అధికారులు ఇంటింటికి వెళ్లి ధృవీకరణ చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. చనిపోయిన వ్యక్తుల పేర్లు, రెండు చోట్ల నమోదైన ఓట్లను తొలగించే ప్రక్రియలో అర్హులైన ఓటర్ల పేర్లు అనవసరంగా తొలగించకుండా జాగ్రత్త పడాలని సూచించారు. ప్రతి బీఆర్ఎస్ బూత్ కార్యకర్త తమ పరిధిలోని ఇళ్లను సందర్శించి ఓటర్ల జాబితాను పరిశీలించాలని పిలుపునిచ్చారు. వేములవాడ నియోజకవర్గంలో బీఆర్ఎస్ అభ్యర్థిగా చల్మెడ లక్ష్మీనరసింహారావు విజయం సాధించాలంటే ప్రతి కార్యకర్త బాధ్యతగా పనిచేయాలని కేటీఆర్ అన్నారు. వేములవాడపై ప్రత్యేక దృష్టి సారిస్తాం. ప్రతి కార్యకర్త వద్దకు నేనే స్వయంగా వస్తానని భరోసా ఇచ్చారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేసిన ఆయన, వ్యవసాయం, విద్య, వైద్యం రంగాల్లో ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు.

ఎన్నికల సమయంలో ప్రకటించిన ఆరు గ్యారెంటీల అమలుపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి ఉందన్నారు. రైతు సంక్షేమ పథకాల అమలు, సామాజిక భద్రతా పింఛన్ల పెంపు వంటి అంశాల్లో బీఆర్ఎస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలను గుర్తు చేశారు. అలాగే కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు రాష్ట్రవ్యాప్తంగా పార్టీ సమావేశాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. త్వరలోనే పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని కూడా చేపట్టనున్నట్లు వెల్లడించారు. కార్యకర్తలపై రాజకీయ కక్షసాధింపు చర్యలు జరిగినా భయపడవద్దని, పార్టీ అన్ని విధాలా అండగా ఉంటుందని కేటీఆర్ భరోసా ఇచ్చారు. కార్యకర్తలే పార్టీకి బలం మీ వెనుక కేటీఆర్ అను నేను, చల్మెడ లక్ష్మీనరసింహారావు ఉంటామని పేర్కొన్నారు. సామాజిక మాధ్యమాల ప్రాధాన్యత రోజురోజుకూ పెరుగుతోందని, ముఖ్యంగా యువత సోషల్ మీడియాను ఎక్కువగా అనుసరిస్తున్నారని కేటీఆర్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలు, ప్రజా సమస్యలకు సంబంధించిన అంశాలను సోషల్ మీడియా వేదికగా ప్రజలకు చేరవేయాలని పార్టీ శ్రేణులకు సూచించారు. ఈ సమావేశంలో పలువురు పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

హైదరాబాద్‌లో భారీ వర్షాల నేపథ్యంలో క్షేత్రస్థాయిలో పర్యటించి డీజీపీ సీవీ ఆనంద్

పోలీసులను అప్రమత్తం ఉండాలని ఆదేశాలు

హైదరాబాద్:జూన్ 13: ప్రజాకలం ప్రతినిధి

హైదరాబాద్ సహా తెలంగాణలోని పలు ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో రాష్ట్ర పోలీస్ డైరెక్టర్ జనరల్ (డీజీపీ) సీవీ ఆనంద్ శనివారం క్షేత్రస్థాయిలో పర్యటించారు. నగరంలోని మల్కం చెరువు, టోలిచౌకి పరిసర ప్రాంతాల్లోని జలమయమైన ప్రాంతాలను ఆయన స్వయంగా పరిశీలించారు. నీటి నిల్వలు, ట్రాఫిక్ అంతరాయాలపై తీసుకుంటున్న చర్యలను డీజీపీ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సైబరాబాద్ పోలీస్ కమిషనర్ రమేష్‌తో మాట్లాడిన డీజీపీ,ప్రస్తుత పరిస్థితులు, ప్రజా రక్షణకు తీసుకుంటున్న జాగ్రత్తలు,రద్దీ నియంత్రణ చర్యలపై సుదీర్ఘంగా చర్చించారు. రోడ్లపై నిలిచిన నీటిని తక్షణమే తొలగించేలా చర్యలు చేపట్టాలని,ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా మున్సిపల్ అధికారులతో సమన్వయం చేసుకుంటూ సాధారణ స్థితిని తీసుకు రావాలని ఆదేశించారు. అత్యంత సమస్యాత్మక ప్రాంతాలపై నిరంతర నిఘా ఉంచాలని, ప్రయాణికులకు ఇబ్బంది కలగకుండా జంక్షన్ల వద్ద అదనపు సిబ్బందిని మోహరించా లన్నారు.

హైదరాబాద్‌తో పాటు రాష్ట్రవ్యాప్తంగా వర్ష ప్రభావిత జిల్లాల్లోని పోలీస్ అధికారులందరూ అత్యంత అప్రమత్తంగా ఉండాలని డీజీపీ సీవీ ఆనంద్ ఆదేశాలు జారీ చేశారు. వర్షాల కారణంగా తలెత్తే ఎలాంటి అత్యవసర పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. క్షేత్రస్థాయి అధికారులు జిల్లా యంత్రాంగం, విపత్తు నిర్వహణ సంస్థలు, మున్సిపల్ అధికారులతో నిరంతరం సంప్రదింపులు జరుపుతూ ప్రజలకు సకాలంలో సహాయం అందేలా చూడాలని స్పష్టం చేశారు. వర్షాల నేపథ్యంలో ప్రజలు కూడా ప్రయాణాల సమయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, నీరు నిలిచిన ప్రాంతాల్లోకి వెళ్లవద్దని, పోలీసులు, అధికార యంత్రాంగం ఇచ్చే సూచనలను

పాటించాలని డీజీపీ విజ్ఞప్తి చేశారు.ప్రస్తుత వర్షాల నేపథ్యంలో ప్రజా రక్షణ, ట్రాఫిక్ నిర్వహణ,తక్షణ అత్యవసర సహాయక చర్యలు అందించేందుకు తెలంగాణ పోలీస్ శాఖ పూర్తి స్థాయిలో నిరంతరం పర్యవేక్షిస్తోందని ఆయన పునరుద్ఘాటించారు.

ప్రభుత్వ భూమిని కాపాడి పేదలకు పంచాలని ఎమ్మార్పీఎస్ డిమాండ్

భూమి కోసం ధర్నా చేస్తామని ప్రభుత్వం కు హెచ్చరిక

కంటోన్మెంట్:జూన్ 13:ప్రజాకలం ప్రతినిధి

బోయిన్‌పల్లి: కంటోన్మెంట్ నియోజకవర్గ పరిధిలోని బోయిన్‌పల్లి సర్వే నంబర్ 157/1 లో ఉన్న ప్రభుత్వ భూమిని ప్రైవేట్ వ్యక్తుల చేతుల్లోకి వెళ్లకుండా కాపాడాలని, ఆ స్థలాన్ని నిరుపేద ప్రజలకు ఇళ్ల స్థలాలుగా పంచాలని ఎమ్మార్పీఎస్ నేతలు డిమాండ్ చేశారు. విలువైన ప్రభుత్వ భూమి ప్రైవేట్ వ్యక్తుల పరమవుతుండటాన్ని వారు తీవ్రంగా ఖండించారు. ఈ భూమిని పరిరక్షించాలనే డిమాండ్‌తో త్వరలోనే భారీ నిరసన ధర్నా చేపడతామని నేతలు స్పష్టం చేశారు.

ఈ భూమి పరిరక్షణ కోసం ఇప్పటికే బీఆర్ఎస్ నాయకులు ఎవరికి వారుగా క్షేత్రస్థాయిలో పోరాటాలు సాగిస్తుండగా, ఇప్పుడు కుల సంఘాల నేతలు సైతం రంగంలోకి దిగి నిరసనలకు సిద్ధం కావడంతో కంటోన్మెంట్ రాజకీయాల్లో తీవ్ర ఆసక్తి నెలకొంది. ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమణదారుల నుంచి కాపాడి, పేదలకు న్యాయం చేసే వరకు తమ పోరాటం ఆపేది లేదని ఎమ్మార్పీఎస్ ప్రతినిధులు హెచ్చరించారు.

Corporate .Office :1-7-511/4, Gemini Colony, Near Pochamma Temple, Zamistanpur, HYDERABAD, TELANGANA, 500020 Cell: 9010972526

Printed, Published and owned by **KALAKONDA RAMAKRISHNA**, Printed at **TEJOMAI PUBLICATION**, H.No. 2-24/98/BLN Colony, IDA Uppal Medchal-Malkajgiri, Hyderabad, Telangana-50013
Published from H.No.10-1-7, Bada Bazar, Beside Pothalingaiah Temple, Azam Raod, Nizamabad,TS -503001 TELANGANA - 503001.
Editor: **KALAKONDA RAMAKRISHNA**, **PRGI.No. TELTEL/2010/33275,** Cell: 90109 72526, Email:prajakalam2010@gmail.com

తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్ హైమావతి

గజ్వేల్ నియోజకవర్గం:13 జూన్ 2026 (ప్రజా కలం ప్రతినిధి)

గజ్వేల్ నియోజకవర్గం మర్కుక్ మండల కేంద్రంలోని పోలీస్ గృహ సముదాయాల్లో ఈ విద్యా సంవత్సరంలో ప్రారంభం కానున్న తెలంగాణ పబ్లిక్ స్కూల్‌కు సంబంధించిన ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ కె. హైమావతి శనివారం

క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,నిరుపేద విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్యను అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తెలంగాణ పబ్లిక్ స్కూళ్లను ప్రారంభిస్తోందన్నారు. ప్రతి నియోజకవర్గానికి ఒక పబ్లిక్ స్కూల్ మంజూరు చేయగా,గజ్వేల్ నియోజకవర్గానికి సంబంధించి మర్కుక్ మండల కేంద్రంలోని పోలీస్ గృహ సముదాయంలో తాత్కాలికంగా ఈ విద్యా సంవత్సరంలో తెలంగాణ పబ్లిక్ స్కూల్‌ను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. పాఠశాలలో 1వ తరగతి నుంచి 8వ తరగతి వరకు ప్రవేశాల ప్రక్రియ కొనసాగుతోందని, తరగతి గదులు, కార్యాలయ గదులు తదితర ఏర్పాట్లు దాదాపు పూర్తయ్యాయని చెప్పారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు అన్ని విధాలుగా చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. తరగతి గదుల్లో ఫర్నిచర్, విద్యుత్ సదుపాయం, వంటగది, మరుగుదొడ్ల నిర్మాణం వంటి పనులను నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా,విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సకాలంలో పూర్తి చేయాలని ఈడబ్ల్యూఐడీసీ ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీఈవో వరగంటి శాస్త్రి, ఈడబ్ల్యూఐడీసీ ఈఈ శ్రీనివాస్ రెడ్డి, సెక్టోరల్ అధికారి రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

రాజీవ్ రహదారిపై ఘోర ప్రమాదం.. ముగ్గురు మృతి

గజ్వేల్ నియోజకవర్గం:13 జూన్ 2026 (ప్రజా కలం ప్రతినిధి)

రాజీవ్ రహదారిపై జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ముగ్గురు మృతి చెందిన విషాద సంఘటన సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గం దుద్దెడ గ్రామ శివారులో శుక్రవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం దుద్దెడ గ్రామానికి చెందిన ఆరే రాధవ్వ (65) రాజీవ్ రహదారిని దాటుతున్న సమయంలో కరీంనగర్ నుంచి హైదరాబాద్ వైపు వెళ్తున్న కారు ఆమెను తప్పించబోయి అదుపుతప్పి విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టి,అనంతరం ఇంటి ఆరుబయట కూర్చున్న ఎరుకల లచ్చవ్వ (60),ఓ బాలిక (12)ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఆరే రాధవ్వ, ఎరుకల లచ్చవ్వ సంఘటన స్థలంలోనే మృతి చెందారు. తీవ్రంగా గాయపడిన బాలికను స్థానికులు వెంటనే సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా,చికిత్స పొందుతూ మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. అదే కారులో ప్రయాణిస్తున్న ముగ్గురు మహిళలకు గాయాలు కావడంతో వారిని చికిత్స నిమిత్తం సిద్దిపేట ఆసుపత్రికి తరలించారు. సమాచారం అందుకున్న పోలీసు కమిషనర్ రష్మీ పెరుమాల్‌తో పాటు పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. కారు అతివేగమే ప్రమాదానికి కారణమని స్థానికులు ఆరోపిస్తున్నారు.

హరిహరాద్వైతం అయ్యప్ప తత్వం

- నేటి నుంచి శ్రీ అయ్యప్ప దేవాలయ రజతోత్సవ వార్షికోత్సవం
- వారం రోజుల పాటు వేడుకలు - కోరిన కోర్కెలు తీర్చే దేవుడు అయ్యప్ప దేవుడు

మెదక్ జూన్ 13(ప్రజాకలం ప్రతినిధి)
మెదక్ జిల్లా మెదక్ పట్టణంలో అయ్యప్ప స్వామి ఆలయంలో భక్తి శ్రద్ధలకు ప్రతి రూపకంగా ఉన్న ఆలయం రజతోత్సవ వేడుకలు నేటి నుంచి ప్రారంభం కానున్నాయి. స్థానిక బ్రాహ్మణ వీధిలో ఉన్న ఆలయం 2001 మే 27న అనంతసాగర్ సరస్వతీ క్షేత్ర నిర్మాత, సరస్వతీ తత్వ ప్రచారాకులు ప్రత్యక్ష పర్యవేక్షణలో అయ్యప్ప స్వామి విగ్రహ ప్రతిష్ఠాపన అత్యంత వైభవంగా జరిగింది. ఆలయం ఏర్పాటై 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా రజతోత్సవ వార్షికోత్సవం, కుంభాభిషేకం నిర్వహణకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఈనెల 14 నుంచి 20 వరకు విశిష్ఠ కార్యక్రమాలు నిర్వహించనున్నారు. సదానంద మఠాధిపతి బసవకళ్యాణ్, మదనానంద పీఠాధీశ్వరులు (రంగంపేట) శ్రీశ్రీశ్రీ మాధవా నంద సరస్వతీ స్వామి ప్రత్యక్ష పర్యవేక్షణ, అష్టకాల విద్యా మనోహర్ శర్మ నిర్వహణలో మహారుద్ర పారాయణం, యజుర్వేద పారాయణం, దేవతా కళ్యాణం, పుష్పార్చన, హవనం, మహా కుంభాభిషేకం, రథోత్సవం, మహాపడి పూజ, దీపోత్సవం కార్యక్రమాలను నిర్వహించనున్నారు.

ఆలయం 12వ వార్షికోత్సవం సందర్భంగా మొదటి కుంభాభిషేకం, 18వ వార్షికోత్సవం పురస్కరించుకొని రెండవ కుంభాభిషేకం వైభవంగా జరిగింది. రజతోత్సవ వార్షికోత్సవం సందర్భంగా మూడవ సారి కుంభాభిషేకం నిర్వహించనున్నారు. మెదక్ పరిసర ప్రాంతాల్లో భక్తుల చేత కుంభాభిషేకం కేవలం మెదక్ అయ్యప్ప ఆలయంలో మాత్రమే నిర్వహిస్తున్నారు.

ఆలయంలో జరిగే నిత్యపూజలు

ప్రతి నెల ఆలయంలో సుబ్రహ్మణ్య ఉత్సవ మూర్తికి అభిషేకం, ఉత్తరా నక్షత్రం రోజు అయ్యప్ప ఉత్సవ మూర్తికి అభిషేకం, మలయాళ పాల్గున మాసంలో స్వామివారి జన్మదినం, మలయాళ చైత్ర మాసంలో విషు పూజ నిర్వహిస్తున్నారు.

నేటి 14 నుంచి 20 వరకు కార్యక్రమాలు
14-06-2026 ఆదివారం
ఉ:05:00 సుప్రభాతము, మహాభిషేకము, అలంకరణ
ఉ॥:07:00 కోటి రుద్ర పారాయణములో భాగంగా మహారుద్ర శ్రీసూక్త పారాయణములు, లక్ష పుష్పార్చన శ్రీశ్రీశ్రీ మాధవానంద సరస్వతీ స్వామి సదానంద మఠాధిపతి బసవకళ్యాణ్, మదనానంద పీఠాధీశ్వరులు రంగంపేట వారి అనుగ్రహభాషణము, భోజన ప్రసాదములు. సా॥ 04:30 గణపతి స్తోత్రములు
మొదలగు స్తోత్ర పారాయణములు జరుగును.
రా॥ 07:30 చిన్నారులచే నృత్య ప్రదర్శన.
15-06-2026, సోమవారం
ఉ:05:00 సుప్రభాతము, నిత్య పూజాదికాలు, అలంకరణ, మంటపాసాదన
ఉ 9:35 శ్రీ మహాగణపతి పూజ, స్వస్తి పుణ్యాహవాచనము, గురుపూజ, పంచగవ్య ప్రాశనము, అఖండ దీపస్థాపన, ఆచార్యాది ఋత్విగ్వరణము, యోగిని, వాస్తు, క్షేత్రపాలక, నవగ్రహ, సర్వతో భద్ర మండల, ప్రధాన కలశ స్థాపన, అగ్నిప్రతిష్ఠ, ఔపాసనము, హవనము, యజుర్వేద పారాయణము
సా. 04:30 ఆవాహిత దేవతా హవనములు. శివానందలహరి పారాయణము సా.5:30 మహా లింగార్చన, ప్రదోషపూజ, అవధారయలు, తీర్థప్రసాద వినియోగము.
రా 7:30 కొరిడే హరిణ పవన్ గారిచే సీతారాముల కళ్యాణము (కథ) 16-06-2026, మంగళవారము
ఉ.5:00: సుప్రభాతము, అభిషేకము, అలంకారము, ఆవాహితా దేవతా పూజ
8:30 సహస్ర మోదక హవనము, యజుర్వేద పారాయణము ఉ 11:30 శ్రీవల్లి దేవసేనా సమేత సుబ్రహ్మణ్య స్వామి కళ్యాణము సా.04:30, రుద్ర హవనము, సౌందర్యలహరి పారాయణము సాయంత్రం 05:30 ఆవాహిత దేవతా పూజ, అవధారయాలు, హారతి, తీర్థప్రసాద వినియోగము, రాత్రి శ్రీ నారసింహ గురుస్థానము భువనేశ్వరి చక్ర భజన, చుంచనకోట. 17-06-2026, బుధవారము ఉ 5:00 సుప్రభాతము, అభిషేకము, అలంకారము, ఆవాహిత దేవతా పూజలు ఉ.8:30 ప్రధాన దేవత మంత్ర హవనములు, యజుర్వేద పారాయణము 11:30 సిద్ధి బుద్ధి సమేత గణపతి కళ్యాణము సా.4:30 పంచసూక్త హవనములు, విష్ణు సహస్రనామ పారాయణము సా.4:30 ప్రదోషపూజ, అవధారయలు, హారతి, మంత్ర పుష్పము, ప్రసాద వితరణ రా.7:30 అష్టావధానము
బ్ర శ్రీ అష్టకాల విద్యాచరణ్ శర్మ గారిచే 18-06-2026, గురువారము ఉ. 5:00 సుప్రభాతము, అభిషేకము, అలంకార దర్శనము 8:30 ఆవాహిత దేవతా పూజలు, శాంతి హవనము, శేష హవనములు, జయాదులు, బలిహరణము, మహా పూర్ణాహుతి, మహదాశీర్వచనము, అన్నప్రసాద వితరణ సా.4:30 లలిత సహస్ర నామ స్తోత్రము, కనకధారా స్తోత్రము, దక్షిణామూర్తి స్తోత్ర పారాయణములు
సా॥ 06:30 హరికథ : బ్ర॥శ్రీ॥ ముప్పవరపు సింహాచల శాస్త్రి గారిచే 19-06-2026, శుక్రవారము
ఉ. 5:00 సుప్రభాతము ఉ॥ 07:00 అష్టోత్తర శత కలశ స్థాపన పూజ (108 కలశాలు)
8:00 శ్రీశ్రీశ్రీ మాధవానంద సరస్వతీ స్వామి వారిచే మూల విరాట్ మూర్తికి ఫల పంచామృత మహాభిషేకము
బ్ర॥ శ్రీ॥ అష్టకాల విద్యామనోహర్ శర్మ గారిచే గోపుర శిఖరములకు అభిషేకము తదుపరి సమస్త భక్తులచే అభిషేకము సూచన: పంచ కట్టుకొని గోచీ పెట్టుకున్న వారికే అభిషేకము చేయు అవకాశం కలదు. (రెడీమేడ్ కుట్టిన ధోతులు కట్టుకొనరాదు సా.4:00 రథోత్సవము పట్టణ పురవీధులలో తిరిగి కార్యక్రమం జరుగుతుంది.
20-06-2026, శనివారం
ఉ.5:00 మహాభిషేకము, అలంకార దర్శనము , 10:00 గురుస్వామి టి.పి. హరిదాసు గారిచే ప్రప్రథముగా మహాపడి పూజ, అయ్యప్ప భక్త సేవా సమాజము వారిచే భజన జరుగును. సాయంత్రము దీపోత్సవం జరుగుతుంది.